

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com
# అక్షర రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAAMUDHRA
RNI No: TELTEL/2024/86684

మేడ్చల్-మల్కాజ్‌గిరి | గురువారం | 05.02.2026 | సంపుటి : 3 | సంచిక :5 | పేజీలు : 8 | వెల : 2/-
MEDCHAL-MALKAJGIRI Thursday 05.02.2026 volume : 3 Issue : 5 Pages : 8 Cost : 2/-



విలేకరులు కావలెను
'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.
సంప్రదించాల్సిన చిరునామా..
సెల్ : 9182 474 575


### సన్నబియ్యం తీసుకున్న వారంతా
# కాంగ్రెస్‌కే ఓటేయాలి
## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

**మున్సిపల్ ఎన్నికల తరవాత రైతుభరోసా**

**రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం**

**తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్**

**తెలంగాణ తల్లి మన సోనియమ్మ**

**మిర్యాలగూడ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి**

రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అడ్డుకోలేరని అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన - ప్రజా విజయోత్సవ' సభలో సీఎం ప్రసంగించారు. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి. ప్రస్తుతం రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాం.



మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 : సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్‌కే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుంది. మిర్యాలగూడ

-మిగతా 2 లో..



**06**

### ప్రభుత్వం భయపడుతోంది
నరవణె పుస్తకంపై ప్రియాంక గాంధీ



**07**

### ఒక్కరోజే రూ.14వేలు పెరిగిన వెండి..
రూ.1.60లక్షలు దాటిన బంగారం



**06**

### మరణశాసనం రాసిన కొరియన్ గేమ్
ఆన్‌లైన్ గేమ్‌కు బానిసలై ఆత్మహత్య

యూపిలో ముగ్గురు అక్కాచెల్లెళ్ల బలవన్మరణం



### ఎస్సీ, ఎస్టీ నిధులు
# మైనార్టీలకు బదలాయింపు
## ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం

**నిజాం నిరంకుశంపై అంకుశం దింపిన గడ్డ**

**ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన సిఎం రేవంత్**

**మహబూబ్‌నగర్ ప్రచారంలో బిజెపి అధ్యక్షుడు నితిన్ నబిన్**

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 4 : తెలంగాణలో రాజకీయాలు చాలా దయనీయంగా ఉన్నాయని.. మనదేశ సంస్కృతి సంప్రదాయాలపై సీఎం రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సిన్హా విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లింల పార్టీ అని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారని గుర్తు చేశారు. బుధవారం నాడు మహబూబ్ నగర్‌లోని ఎంవిఎస్ కాలేజీ గ్రౌండ్‌లో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనం

-మిగతా 2 లో..



### తెలంగాణ
# మిర్చి రైతులకు గుడ్ న్యూస్
**ఎనుమాముల మార్కెట్‌లో భారీగా పెరిగిన ధరలు**

**దేశీ మిర్చి క్వింటా 41,200 రూపాయలకు అమ్మకం**

వరంగల్, ఫిబ్రవరి 4 : తెలంగాణలో మిర్చి ధరలు గణనీయంగా పెరుగుతున్నాయి, రైతులకు ఆశాజనకంగా మారాయి. వరంగల్ జిల్లా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో దేశీ మిర్చి క్వింటా

-మిగతా 2 లో..

### సినీ పరిశ్రమ కేంద్రంగా
# హైదరాబాద్
## తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట



**అన్ని భాషల వారు తరలివచ్చినా ప్రోత్సాహం**

**ఉగాది రోజు గద్దర్ అవార్డుల ప్రదానం**

**మీడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**

తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో డిప్యూటీ సీఎం కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను ఫిల్మ్ ఇండస్ట్రీకి కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్ని భాషల సినీ పరిశ్రమలు ఇక్కడికి విస్తరించేలా అనుకూల వాతావరణం కల్పిస్తామన్నారు.

హైదరాబాద్,ఫిబ్రవరి 4 : దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని వెల్లడించారు. కళల ద్వారా సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. అందుకే గద్దర్ పేరు మీద సినిమా అవార్డులను ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డులు ఇవ్వాలని జ్యూరీ సభ్యులకు

-మిగతా 2 లో..

### తెలంగాణను అవమానించిన
# పవన్‌కు ఇక్కడేం పని
## పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో
**టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యలు**

పవన్ ఒక ఆంధ్ర నాయకుడని, ఆయన తెలంగాణ వ్యతిరేకి అని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.ఈ మేరకు పవన్ కల్యాణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ తన రాజకీయాలను ఆంధ్రాలోనే చేసుకోవాలని, తెలంగాణలో ఆయన ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు.



హైదరాబాద్, ఫిబ్రవరి 4 : తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహేశ్ గౌడ్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారు. బీజేపీ నేతలు పవన్ కల్యాణ్‌ను భిక్షాం దేహీ అని అడిగారు' అని ఆయన ఎద్దేవా

-మిగతా 2 లో..



### నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 130 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 157 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 228 (కిలో) |
| స్కిన్ లెస్ | 259 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹72



### విద్యుత్ కనెక్షన్లకు
# కొత్త మార్గదర్శకాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 4 : తెలంగాణలో విద్యుత్ కొత్త కనెక్షన్ల జారీలో గురువారం నుంచి భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఇందుకోసం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. గతంలో స్తంభాలు, లైన్స్ కోసం వినియోగదారుల నుంచి దూరాన్ని బట్టి ఒక్కో రీతిలో ఫీజు వసూలు చేసేవారు. ఇకపై ఫిక్స్‌డ్ ఛార్జీలు వసూలు చేయనున్నారు. గృహ విద్యుత్ కనెక్షన్‌లకు 1 కిలో వాట్ వరకు రూ.500. ఒకటి నుంచి 5కేవీ వరకు రూ.500? కిలో వాట్‌కి రూ.600 చొప్పున వసూలు చేయనున్నారు.

### జగిత్యాల ఎమ్మెల్యే
# సంజయ్‌కు క్లీన్ చిట్

**పార్టీ మారిన దాఖలాలు లేవన్న స్పీకర్**

**స్పీకర్ తీర్పును స్వాగతించిన సంజయ్**

**తాను బిఆర్ఎస్ ఎమ్మెల్యేగానే ఉన్నాని వెల్లడి**



హైదరాబాద్, ఫిబ్రవరి 4 : జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్లీన్‌చిట్ ఇచ్చారు. సంజయ్ పార్టీ మారినట్లు ఆధారాలు లేవని, ఆయన్ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే పరిగణిస్తున్నామని స్పీకర్ తీర్పు

-మిగతా 2 లో..

### స్పీకర్ తీరు రాజ్యాంగానికే
# గొడ్డలి పెట్టు
**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్‌చిట్‌పై కేటీఆర్ ఆగ్రహం**

హైదరాబాద్, ఫిబ్రవరి 4 : ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను స్పీకర్ వరుసగా కొట్టివేస్తున్న తీరు రాజ్యాం గానికే గొడ్డలిపెట్టని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సాక్షాత్తూ ముఖ్య మంత్రే స్వయంగా జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కి కండువా



-మిగతా 2 లో..

## లోక్‌సభలో విపక్ష సభ్యుల ఆందోళన

**నేటికి వాయిదా వేసిన స్పీకర్ ఓం బిర్లా**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 :** విపక్ష సభ్యుల ఆందోళనల మధ్య లోక్‌సభ గురువారం నాటికి వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. లోక్‌సభలో ప్రసంగించాల్సి ఉంది. అయితే మోదీ ప్రసంగానికి ముందే సభను స్పీకర్ గురువారానికి వాయిదా వేశారు. రాష్ట్రపతి ప్రసంగాని కి ధన్యవాదాలు తెలిపే క్రమంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుం డటంతో సభ బుధవారం నాడు మూడుసార్లు వాయి దా పడింది. తొలుత సభ ప్రారంభం కాగానే భారత్ –అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చ జరపాలంటూ విపక్ష సభ్యులు పట్టుబట్టడంతో గందరగోళ పరిస్థితుల మధ్య మధ్యాహ్నం 12 గంటల వరకూ లోక్‌సభ వాయిదా పడింది. దీంతో విపక్ష సభ్యులు పార్లమెంటు మెట్ల వద్ద ప్లకార్డులతో నిరసనకు దిగారు. మోదీ సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంత రం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభం కాగానే మళ్లీ గందరగోళం తలెత్తింది. దీంతో మధ్యాహ్నం 2 గంటలకు సభలో సమాధానం ఇస్తానని కేంద్ర మంత్రి పీయూష్ గెయల్ చెప్పడంతో సభ రెండోసారి వాయిదా పడింది. తిరిగి 2 గంటలకు సభ ప్రారంభం కాగానే పీయూష్ గోయల్ మాట్లాడుతుండగా.. 8 మంది ఎంపీలను సమావేశాల నుంచి బహిష్కరించ డంపై స్పీకర్ ఓం బిర్లాకు వ్యతిరేకంగా విపక్ష సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. దీంతో సాయంత్రం 5 గంటలకు సభ వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. తిరిగి సభ ప్రారంభమై మోదీ ప్రసంగించాల్సి ఉండగా దీనికి ముందే స్పీకర్ సభను గురువారానికి వాయిదా వేశారు.



## ఫోన్ బ్లాక్ చేయడంపై ఆగ్రహం

**ప్రియుడిని కిరాతకంగా చంపిన ప్రియురాలు**

**రాయపూర్, ఫిబ్రవరి 4 :** ప్రియుడు తన ఫోన్ నెంబర్ బ్లాక్ చేశాడన్న కోపంతో ఓ యువతి దారుణానికి ఒడిగట్టింది. ప్రియుడిని అతి కిరాతకంగా కత్తితో పొడిచి చంపేసింది. ఈ సంఘటన ఛత్తీస్‌గఢ్‌లో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. బిలాస్‌పూర్‌కు చెందిన 25 ఏళ్ల కమ్తా ప్రసాద్ సూర్య వంశీ హోటల్‌లో సర్వర్‌గా పని చేస్తున్నాడు. తన స్నేహితులతో కలిసి హోటల్‌కు దగ్గరలో ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. ఆరు నెలల క్రితం అతడికి ఇన్‌స్టాగ్రామ్‌లో 22 ఏళ్ల రోషిణి సూర్యవంశీతో పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్తా ప్రేమగా మారింది. కలిసి తిరిగే వారు.. ఫోన్‌లో గంటలు, గంటలు మాట్లాడుకునే వారు. అయితే, గత మూడు రోజుల నుంచి ప్రసాద్ వింతగా ప్రవర్తించటం మొదలెట్టాడు. రోషిణి ఫోన్ నెంబర్‌ను బ్లాక్ చేశాడు. దీంతో రోషిణి తీవ్ర ఆగ్రహానికి గురైంది. అతడు వేరే అమ్మాయి తో తిరుగుతున్నాడేమోనన్న అనుమానం వచ్చింది. మంగళవారం మధ్యాహ్నం కత్తి తీసుకుని ప్రసాద్ ఉండే ఇంటి దగ్గరకు వెళ్లింది. ప్రసాద్ తలుపు తెరవగానే అతడి మొబైల్ ఫోన్ ఇవ్వాలని డిమాండ్ చేసింది. అతడు ఇందుకు ఒప్పుకోలేదు. ఇద్దరి మధ్యా గొడవ మొదలైంది. కట్టలు తెంచుకున్న కోపంతో రోషిణి ప్రసాద్‌పై కత్తితో దాడి చేసింది. నేరుగా అతడి గుండెపై పొడిచింది. ప్రసాద్ గట్టిగా అరవటంతో లోపల ఉన్న ఫ్రెండ్ బయటకు వచ్చాడు. ప్రసాద్ నేలపై రక్తపు మడుగులో పడిపోయి ఉన్నాడు. ఆ ఫ్రెండ్ వెంటనే ప్రసాద్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లాడు. ప్రసాద్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు చనిపోయినట్లు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.నిందితురాలు రోషిణిని అరెస్ట్ చేశారు. పోలీస్ అధికారి మాట్లాడుతూ.. 'ఆ యువతి మృతుడి ఇంటికి వచ్చింది. అతడి ఫోన్ ఇవ్వమని డిమాండ్ చేసింది. గొడవ సందర్భంగా కత్తితో అతడి గుండెపై పొడిచింది. అతడు అక్కడికక్కడే చనిపోయాడు' అని తెలిపారు. కాగా, బీజేపీ నాయకుడు, జిల్లా పంచాయత్ ప్రెసిడెంట్ రాజేష్ సూర్యవంశీకి ప్రసాద్ మేనల్లుడని తెలుస్తోంది.

## ఏసీబీ వలలో ప్రభుత్వోద్యోగి

**పదివేలు తీసుకుంటుండగా పట్టివేత**

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 :** ఏసీబీ వలలో మరో ప్రభుత్వ ఉద్యోగి చిక్కారు. నగరంలోని బండ్లగూడ డిప్యూటీ విద్యాశాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న శివప్రసాద్ బుధవారం ఓ స్కూల్ యాజమాన్యం నుంచి రూ. 10 వేలు తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. పదవతరగతి పరీక్ష కేంద్రం నుంచి తమ పాఠశాలను తొలగించవద్దని బాధితుడు కోరగా అందుకు శాఖాధికారులు లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా రూ.10 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. జూనియర్ అసిస్టెంట్‌ను నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అధికారులు వివరించారు.

## కాంగ్రెస్ స్కాములను ఒక్కొక్కటిగా బయటపెడుతున్నాం

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 4 :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ స్కాములను ఒక్కొక్కటి గా బయటపెడుతున్నామని, మూసీ నది పేరిట లక్షల కోట్ల దోపిడీని బీఆర్ఎస్ అడ్డుకుందని అన్నారు. లగచర్లలో అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవాలని చూస్తే బీఆర్ఎస్ అడ్డుకుందని, హిల్ట్ పాలసీలో లక్షల కోట్ల కుంభకోణాన్ని బీఆర్ఎస్ బయటపెట్టిందని చెప్పారు. అలాగే, సింగరేణి అవినీతిని తమ పార్టీ బయటపెట్టిందని కేటీఆర్ వెల్లడించారు. కేఎల్ఎస్ఆర్ ఇన్ఫ్రా కంపెనీని సీఎం రేవంత్ రెడ్డి బినామీ కంపెనీగా కేటీఆర్ అభివర్ణించారు. జనవరి 23న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కేఎల్ఎస్ఆర్‌పై సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చిందని, దివాళా తీసిన కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇస్తున్నారని సుప్రీంకోర్టు ప్రశ్నించిందని ఆయన చెప్పారు. కేఎల్ఎస్ఆర్ ఇన్ఫ్రాకు రూ.6 వేల కోట్ల టెండర్లు ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి బినామీ చీఫ్ మినిస్టర్ అని, ఆయన్ను వెనుక నుంచి వేరే వాళ్లు నడిపిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కేఎల్ఎస్ఆర్‌కు అప్పగించారని కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డిపై గతంలో రైడ్స్ జరిగితే అందులో కేఎల్ఎస్ఆర్ కంపెనీ రేవంత్ రెడ్డి బినామీ కంపెనీ అని ఐటీ శాఖ అనుమానం వ్యక్తం చేసిందన్నారు. కేఎల్ఎస్ఆర్ కంపెనీలో రేవంత్ రెడ్డి బినామీ పెట్టుబడులు ఉన్నాయని 2018లోనే ఐటీ చెప్పిందని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి సీఎం కాగానే కేఎల్ఎస్ఆర్‌కు రెక్కలు వచ్చాయన్నారు కేటీఆర్. మెదక్‌లో ఆర్ అండ్ బి వర్క్స్, షాద్‌నగర్ పరిగి రోడ్, ఇరిగేషన్ వర్క్స్ ఇచ్చారని కేటీఆర్ అన్నారు. 2023 జులై నుంచి కేఎల్ఎస్ఆర్ కంపెనీ దివాళా తీసిందని ఆయన చెప్పారు. బినామీ బాగోతం బయటకు రాకుండా ఉండటం కోసం దావోస్ నుంచి బాగోతం నడిపారని మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. కేఎల్ఎస్ఆర్ సంస్థకు ఇచ్చిన కాంట్రాక్టులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దావోస్‌లో సీఎం మాయమయ్యారనే వార్తలు వచ్చాయన్నారు. బినామీ బాగోతాలు చక్కబెట్టుకోవడం కోసమే ముఖ్యమంత్రి మాయమయ్యారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కేఎల్ఎస్ఆర్ కంపెనీ నుంచి రేవంత్ రెడ్డి కుటుంబీకులకు చెందిన కంపెనీలకు డబ్బులు బదిలీ అయ్యాయని కేటీఆర్ ఆరోపించారు. కేఎల్ఎస్ఆర్ కంపెనీపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సంబంధించిన తీర్పు కామెడీ సీరియల్ అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గాంధారి ప్రసాద్ కుమార్‌గా మారారని ఆయన విమర్శించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు స్వయంగా సీఎం కండువా కప్పారని తెలిపారు. దీనిపై కోర్టులోనే తేల్చుకుంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## క్యాన్సర్‌పై అవగాహనే ముఖ్యం

- ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి
- అవగాహన కోసం షార్ట్‌ఫిల్మ్‌లు తీస్తా
- క్యాన్సర్ దినోత్సవంలో చిరంజీవి



**హైదరాబాద్, ఫిబ్రవరి 4 :** క్యాన్సర్‌పై అందరిలోనూ అవగాహన రావాలని అగ్రనటుడు మెగాస్టార్ చిరంజీవి అన్నారు. శరీరంలో వచ్చే మార్పులు గమనించాలని.. నిర్లక్ష్యం చేయకూడదని చిరంజీవి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అందరూ జీవనశైలిలో మార్పులు చేసుకుని ఆరోగ్యకరమైన వాటిని తినాలని చిరంజీవి అన్నారు. భవిష్యత్తులో క్యాన్సర్‌పై అవగాహన కోసం తాను షార్ట్‌ఫిల్మ్‌లు తీయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు చిరంజీవి చెప్పారు. అది తన బాధ్యత అని అన్నారు. అందరూ జాగ్రత్తగా ఉంటూ ఈ మహమ్మారిని తరిమికొట్టాలన్నారు. గతంలో నా స్నేహితుడు ఒకరు క్యాన్సర్ బారిన పడితే వెంటనే గమనించి వైద్యం తీసుకున్నాడు. దాన్ని నివారించగలిగాం. ఇప్పుడు పదేళ్ల నుంచి హాయిగా ఉంటున్నాడు. శరీరం చెప్పే మాట అందరూ వినాలి. నాకు క్యాన్సర్ రాదులే అని నిర్లక్ష్యం చేయకూడదు. మన అలవాట్లు, వాతావరణం, వంశపారంపర్యంగా కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మొదటి దశలోనే దాన్ని గుర్తిస్తే 90 శాతం తగ్గించుకునే అవకాశాలు ఉన్నాయి. అమ్మాయిలకు చిన్న వయసులోనే వ్యాక్సిన్‌లు వేయిస్తే కొన్నిరకాల క్యాన్సర్ల బారిన పడకుండా కాపాడొచ్చు. మహిళలు కూడా జాగ్రత్తగా ఉండాలి. వ్యాక్సిన్‌లు తీసుకోవాలి.



## తెలంగాణ కోసం రేవంత్ ఏనాడైనా పోరాడిండా?

**మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్న**

**మెదక్, ఫిబ్రవరి 4 :** తెలంగాణ కోసం తాము మంత్రి పదవులు త్యాగం చేశామని.. సీఎం రేవంత్‌రెడ్డి ఎప్పుడైనా రాష్ట్రం కోసం పోరాడారా? అని భారత రాష్ట్రసమితి ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఏ ముఖం పెట్టుకుని మెదక్ ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ధ్వజమెత్తారు. 'మెదక్ నుంచి సిద్దిపేటకు ఆఫీసులను నేను తరలించానని అంటున్నారు. నేను తరలించిన ఆఫీస్ పేరు చెబితే నేనే తెచ్చిస్తా. రేవంత్‌రెడ్డి ఒక్కటంటే.. నేను రెండంటాను. ఆయన మంచి మాట్లాడితే.. మేము మంచే మాట్లాడతాం. ఆయన భాష జారితే.. మేము కూడా జారాల్సి వస్తుంది. రైతు భరోసా సొమ్ము ఈనెల 11లోపు ఇవ్వకపోతే కర్షక ఆగ్రహానికి గురికాక తప్పదు' అని హరీశ్‌రావు అన్నారు.

## వేములవాడలో బిజెపి జెండా ఎగరేస్తాం

- ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్
- పోలీసులు నిష్పక్షపాతంగా ఉండాలని హితవు



**వేములవాడ, ఫిబ్రవరి 4 :** వేములవాడ మున్సిపాలిటీని భాజపా కైవసం చేసుకోవడం ఖాయం అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. నిధులిచ్చేది మోదీ... తెచ్చేది నేను. మరి కాంగ్రెస్, భారాసకు ఎందుకు ఓట్లేయాలి?కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలు చేశారా? అని ప్రశ్నించారు. సిరిసిల్ల, వేములవాడలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్ పాల్గొన్నారు. మహిళలకు రూ.2500, తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారా? నిరుద్యోగ భృతి ఇచ్చారా? పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేశారు. కేంద్రం నిధులిస్తే కమిషన్లు దండుకున్నారు. మళ్లీ దొంగ హామీలతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మీ ముందుకు వస్తున్నారు. ఎందుకు ఓటేయాలంటూ ఆ రెండు పార్టీలను నిలదీయండని బండి సంజయ్ పిలుపునిచ్చారు. వేములవాడ ఎమ్మెల్యే భాజపా కార్యకర్తలను బెదిరిస్తుంటే పోలీసులు వంతపాడతారా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే వేములవాడలోనే కూర్చుంటా.. మీ డీజీపీ, ఎస్పీని ఇక్కడికి రప్పించాల్సి ఉంటుంది అంటూ.. సిరిసిల్ల పోలీసులను కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై విరుచుకుపడ్డారు. మా రిక్వెస్ట్‌ను చేతగానితనంగా భావిస్తున్నారా? ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని లేదా అని అన్నారు. సిరిసిల్ల సీఐ క్రిష్ణ.. భాజపా నాయకులు, సిబ్బందిపై దాడి చేసి ఓవరాక్షన్ చేశారని బండి సంజయ్ మండిపడ్డారు. తక్షణమే విధుల్లోంచి తప్పించకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు.

## మరణించిన జర్నలిస్ట్ కుటుంబాలకు లక్ష సాయం

**ప్రముఖ జర్నలిస్టుల జీవితాలపై పుస్తకాల ప్రచురణ**
**మీడియా అకడామీ కృషిని అభినందించిన మండలి ఛైర్మన్ గుత్తా**

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 :** మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు అండగా మేమున్నాం అనే భరోసా ఇచ్చి వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్న తెలంగాణ మీడియా అకాడమీ జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమం అభినందనీయం అని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ మరియు అకాడమి ప్రచురించిన చిరుపుస్తకాలు ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావుతో కలిసి శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనమండలి ఛైర్మన్ మాట్లాడుతూ, అక్షరమే ఆయుధంగా క్షేత్రస్థాయిలో పని చేసే జర్నలిస్టులు అకాల మృతి చెందడం బాధాకరమన్నారు. మరణించిన జర్నలిస్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలు మంజూరు చేయడంతోపాటు అయిదు సంవత్సరాల పాటు పెన్షన్ సదుపాయం కల్పించడం మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు తోడ్పడుతుందని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా పాత్రికేయ రంగంలో అనేక సంవత్సరాలు సేవలందించిన ప్రముఖ జర్నలిస్టు జీవిత విశేషాలు తెలిపే చిరు పుస్తకాలు ఆవిష్కరించడం వలన రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. నేటి సమాజంలో ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో ఎన్ని మార్పులు వచ్చినా తను నేను మాత్రం పత్రికలు చదివితినే సంతృప్తి చేందుతానని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. విద్యా, ప్రజా వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు కె. కేశవ రావు మాట్లాడుతూ, ప్రముఖుల చరిత్ర తెలిపే పుస్తకం చదవడం సులభం. కాని అదే చరిత్ర ను మోనోగ్రాఫ్ గా అందించడం మాటలు కాదు. అది అక్షర రూపం దాల్చడంలో భాగస్వాములైన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సమాజానికి అద్దం పట్టేది వార్త అయితే ఆ వార్త వెనుక ఉన్న నిజాన్ని వెలికితీసిన జర్నలిస్ట్ భవిష్యత్తు తరాలకు దారి చూపిన వారవుతారు. సోషల్ మీడియా ను కంట్రోల్ చేయడం ఎవరి తరం కాదన్నారు. కానీ దీనిపై మన జర్నలిస్టులందరూ ఎకతాటిపై వచ్చి చర్చించడం లేదా వర్క్ షాప్ లు నిర్వహించి కొంత మార్పుకు నాంది పలకాలన్నారు. తెలంగాణ మీడియా అకాడమి ఛైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, చనిపోయిన 18 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ, ప్రమాదానికి గురైన జర్నలిస్టుకు 50 వేల ఆర్థిక సహాయం చెక్కును అందజేసినట్లు వివరించారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన రద్దు

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము
- కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 :** మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను రద్దు చేశారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము బుధవారంనాడు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. రాజ్యాంగంలోని 356వ అధికరణలోని క్లాజ్ (2) ద్వారా తనకు సంక్రమించిన అధికారాలతో 2025 ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ జారీ చేసిన ఆదేశాలను రద్దు చేస్తున్నట్టు రాష్ట్రపతి ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2026 ఫిబ్రవరి 4వ తేదీ నుంచి తక్షణమే ఈ ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు తెలిపారు. జాతుల మధ్య ఘర్షణలతో మణిపూర్ అట్టుడకడంతో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ గతేడాది రాజీనామా చేశారు. దీంతో తొలుత 6 నెలలపాటు అక్కడ రాష్ట్రపతి పాలన విధించి మరోసారి దానిని పొడిగించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కేంద్రం చేపట్టిన సన్నాహకాల్లో భాగంగా బీజేపీ రాష్ట్ర శాసనసభా పక్ష నేతగా యుమునాం ఖేమ్‌చంద్ సింగ్‌ను ఆ పార్టీ ఎమ్మెల్యేలు మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో 62 ఏళ్ల ఖేమ్‌చంద్ మణిపూర్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మణిపూర్ రాజకీయాల్లో బీజేపీ కీలక నేతగా ఖేమ్‌చంద్ పేరు తెచ్చుకున్నారు. 2017, 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఇంఫాల్ వెస్ట్‌లోని సింజమీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2017 మార్చి నుంచి 2022 మార్చి వరకూ మణిపూర్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ సాధించడంతో బీరేన్ సింగ్ ప్రభుత్వంలో రెండోసారి క్యాబినెట్ మంత్రిగా సింగ్ నియమితులయ్యారు. మున్సిపల్ పాలనా వ్యవహారాలు, హౌసింగ్ డెవలప్‌మెంట్, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, విద్యా శాఖలను నిర్వహించారు. 2025 ఫిబ్రవరిలో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించేంత వరకూ ఆ పదవులను ఆయన సమర్థవంతంగా నిర్వహించారు.



## సంజయ్ ఇకనైనా బుద్ధిగా ఉండు

- కాంగ్రెస్ రాజకీయాలను వదులుకో
- ఎమ్మెల్యేకు జీవన్ రెడ్డి చురకలు

**జగిత్యాల, ఫిబ్రవరి 4 :** స్పీకర్ తీర్పుతో అయినా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఇక కాంగ్రెస్ జోలికి రాకుంటే మంచి దని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యే సంజయ్ అనర్హత పిటిషన్‌పై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తు న్నట్లు జీవన్ రెడ్డి వెల్లడించారు. బుధ వారం నాడు జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 'ఎమ్మెల్యే సంజయ్ అనర్హత పిటిష న్‌పై శాసనసభ స్పీకర్ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నా. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నా అని సంజయ్ చెప్పడాన్ని స్వాగతిస్తున్నా. సంజయ్ నీకు దొంగ బుద్ధి ఎందుకు?. స్పీకర్ తీర్పుతో పద్ధతిగా ఉండు. నా కాంగ్రెస్ పార్టీలో చిచ్చుపె ట్టకు. నీ బీఆర్ఎస్ పార్టీలో నువ్వు కరెక్ట్‌గా ఉండు. నా పార్టీ అంతర్గత విషయాల్లో ఎందుకు వేలు పెడుతున్నావు?. అభివృద్ధి అంటే పక్కింట్లోకి కన్ను వేయడమా?. గడిచిన రెండు ఏళ్లలో సీఎం రేవంత్‌తో ఉండి నువ్వు చేసిన అభివృద్ధి ఏంటీ చెప్పు.. సంజయ్?' అని మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. మరోవైపు ఏడాదిన్నర కాలంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మధ్య విభేదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన సంజయ్‌కు పార్టీలో ప్రాధాన్యం ఇవ్వడంపై జీవన్ రెడ్డి గతంలోనూ ఘాటుగా విమర్శించారు. తాజాగా మున్సిపల్ ఎన్నికల వేళ టికెట్ల అంశంతో ఆ విభేదాలు మరింత ముదిరినట్టు తెలుస్తోంది. జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం 50 వార్డులు ఉండగా.. 29 టికెట్లు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి, 21 టికెట్లు జీవన్ రెడ్డి వర్గానికి పార్టీ అధిష్ఠానం కేటాయించినట్లు సమాచారం. ఈ అంశం జీవన్ రెడ్డి వర్గంలో మరింత అసంతృప్తిని పెంచిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ**

**ఖమ్మం, ఫిబ్రవరి 4 :** తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఇప్పటికే 4.5 లక్షల ఇళ్లు మంజూరు చేయగా, రెండో జాబితా పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కీలక ప్రకటన చేశారు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ.. త్వరలో రెండో విడత లబ్ధిదారుల జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన వారందరికీ ఈ విడతలో ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. రజకీయాలను పక్కనపెట్టి పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు.ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఖాళీ స్థలం ఉండి ఇల్లు నిర్మించే పేదలకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. మొత్తం 4 విడతల్లో లబ్దిదారుల ఖాతాల్లో ఆ మొత్తం నిధులు జమ చేస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో పేదలు ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టారు. మరికొన్ని చోట్ల ఇళ్ల నిర్మాణాలు సైతం పూర్తయ్యాయి.

# గాడితప్పుతున్న పార్లమెంట్ సమావేశాలు!



**పార్లమెంట్ సమావేశాలు గాడి తప్పాయి. సభలో చర్చలకు ఆస్కారం లేదు. రూల్స్ పాటించడం లేదు. అటు ప్రభుత్వం, ఇటు విపక్షం రెండు పక్షాలు కూడా పంతాలకు పోతూ ప్రజాధనాన్ని, సమయాన్ని వృధా చేస్తున్నాయి. పోడియంలోకి దూసుకుని రావడం, అరవడం, కేకలు పెట్టటం సభనుంచి వెళ్లిపోవడం ఏ రకమైన ప్రజాస్వామ్యమో కాంగ్రెస్ చెప్పాలి. గత మూడు రోజులుగా ఇదే తంతు సాగుతోంది. గతంలో లాగానే ఈ బడ్జెట్ సమావేశాల్లో కూడా ఇది కనిపిస్తోంది. సమస్యలను చర్చించడానికి ఉన్న పద్ధతులను వదిలేసి కాంగ్రెస్ సభాస్తంభన అస్త్రాన్ని ఉపయోగించుకుంటోంది. కేవలం సభా కార్యక్రమాలకు అవరోధం లేదా, అంతరాయం కల్పించడం ద్వారా సభా కార్యక్రమాలు సాగకుండా చేస్తోంది.**

గతంలో అనేక సందర్భాల్లో ఇదే పద్ధతిని అవలంబించింది. సాధారణంగా బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ, ఆ తరవాత బడ్జెట్‌పై చర్చలు ప్రధానంగా ఉంటాయి. ఈ సందర్భంగా ఏదేని అంశాన్ని చర్చించే అవకాశం ఉంటుంది. కానీ కాంగ్రెస్ చర్చ కోరుకోవడం లేదు. కేవలం రచ్చనే కోరుకుంటోంది. దీంతో ప్రచారం వస్తుందన్న ధీమాలో ఉంది. ఇకపోతే ప్రధానంగా మాజీ ఆర్మీ చీఫ్ నరవణె పుస్తకం ఆధారంగా చైనా సరిహద్దుల్లో పరిస్థితులు, అమెరికాతో ఒప్పందం పైనా చర్చించాలని రాహుల్ లేదా కాంగ్రెస్ కోరుకుం టోంది. అయితే దీనికి కొన్ని రూల్స్ ఉన్నాయి. ఈ మేరకు చర్చకు ప్రతిపాదించి, చర్చ చేయవచ్చు. ఇకపోతే అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రభుత్వం ప్రకటన చేయకముందే కాంగ్రెస్ యాగీ చేస్తోంది. ఇంతకాలం ట్రేడ్ డీల్ జరగనందుకు మోడీపై దుమ్మెత్తి పోసారు. మన సమస్యలపై పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పుడు ట్రేడ్ డీల్ కుదరగానే అదేదో ద్రోహం జరిగినట్లుగా లేదా మోడీ అమెరికాకు అమ్ముడు పోయినట్లుగా ఆరోపిస్తున్నారు. పార్లమెంటులో ప్రభుత్వం ప్రకటనకు సిద్దంగా ఉన్న సమయంలోనే సమావేశాల్లో రచ్చ చేయడం కాంగ్రెస్‌కే చెల్లింది. అమెరికా -భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం జరిగిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపోస్టేషల్ మీడియాలో ప్రకటించటం, ఆ తరువాత మన ప్రధాని మోడీ అవునన్నట్టుగా ట్రంప్‌నకు ధన్యవాదాలు చెప్పుకోవటం జరిగింది. భారతదేశ ఆత్మగౌరవాన్ని, ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షించేదిగా ఉన్నదీ లేనిదీ చర్చిస్తే తెలుస్తుంది.

ఏకపక్షంగా అదనపు సుంకాలు విధించటం దగ్గర నుంచి మన ఆర్థిక వ్యవస్థను అవహేళన చేయటం దాకా ట్రంపు సాగించిన బెదిరింపులపై భారత్ ఓపిక పట్టింది. యూరోపియన్ యూరియన్‌తో ఒప్పందం కుదరగానే ఇప్పుడు ట్రంప్ దిగివచ్చారు. అయితే దీనిని సానుకూలంగా చూడాల్సి విపక్షాలు ప్రభుత్వం లొంగిపోయిందని విమర్శలకు దిగడం ఎంతవరకు సమంజసమో సమాధానం చెప్పాల్సిందే! దేశ అవసరాలను బట్టి, అవకాశాలను బట్టి మనం వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవటం సాధారణ విసయం. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఇదే చేస్తుంది. నిజానికి అహంకారపూరితంగా అమెరికా అధ్యక్షుడు బెదరింపు ధోరణితో వ్యవహరించారు. మన దేశం చౌకగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుంటే- వద్దని అడ్డం పడ్డాది. మన దేశ రైతాంగాన్ని దారుణంగా దెబ్బ తీసేవిధంగా తన వ్యవసాయోత్పత్తులను దిగుమతి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చారు. మనం ఏయే దేశాలతో వాణిజ్య సంబంధాలను కలిగి ఉండాలో, కూడదో అదే నిర్దేశించాలని చూశారు. . ఇలాంటి తలబిరుసు పెత్తనానికి భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ తలవొంచకూడదని నిర్ణయించి, ఇంతకాలం ట్రేడ్ డీల్‌ను పక్కన పెట్టింది. పాకిస్తాన్-ఇండియా యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ అనేకసార్లు ప్రకటించుకున్నా, భారత్‌పై సుంకాలను భారీగా విధించినా, అక్రమ వలసల పేరిట భారతీయులకు సంకెళ్లు వేసి, దేశంలో దించిపోయినా- భారత్ ఓపిక పట్టింది. ఇప్పుడు కూడా ట్రంప్ ప్రకటించేదాకా ఒప్పందంపై మనం ముందుకు రాలేదు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి ఎన్నికయ్యాక- తన దారిలోకి రాని దేశాలపై ఎడాపెడా సుంకాలు విధించటం ఒక వ్యూహంగా ఎంచుకున్నాడు. కెనడా, బ్రిటన్, దక్షిణ కొరియా వంటి మిత్రదేశాలపైనా, రష్యా, చైనా వంటి పోటీ దేశాలపైనా విరుచుకుపడ్డాడు. సుంకాల విధింపుతో ఆయా దేశాల వాణిజ్యానికి తాత్కాలికంగా నష్టం కలిగించారు. అయితే ధరలు పెరిగి అమెరికా పౌరులకు కూడా అంతే సమస్య ఎదురవుతుంది. దీంతో, ట్రంప్ దూకుడుకు వ్యతిరేకంగా అమెరికాలోనూ పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. సుంకాలు ఎదుర్కొన్న అనేక దేశాలు సైతం అదే పద్ధతిలో సమాధానం చెప్పాయి. నీకు మేమంత దూరమో మాకు నువ్వూ అంతే దూరం అని సమాధానం ఇచ్చాయి. భారత్ కూడా అదే పద్దతిని అవలంబించింది.

మోడీ ప్రభుత్వం ఏ మాత్రం లొంగుబాటుకు ఒప్పుకోలేదు. మనపట్ల అమెరికాలోనే సానుకూలత వ్యక్తం అయ్యింది. అమెరికాలో ఒత్తిడి తట్టుకోలేక ట్రంప్ భారత్‌తో ఓ రకంగా కాళ్ళ బేరానికి వచ్చాడని చెప్పుకోవాలి. అంతేగానీ భారత్ పరువు పోయిందని, మోడీ లొంగిపోయాడని విమర్శించే వారికి అంతర్జాతీయ వ్యవహారాలు తెలియవను కోవాలి. ఈ విషయంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు ముందున్నారు. ట్రంప్ బెదరింపులకు లొగివుంటే ఎప్పుడో ఒప్పందం ఖరారు అయ్యేది. అయితే ఇవన్నీ చర్చించాల్సిన అంశాలే. కాదని ఎవరూ అనడం లేదు. పార్లమెంటులో చర్చకు ముందే గలాభా సృష్టించడం ద్వారా కాంగ్రెస్ రాజకీయ పైత్యాన్ని చాటుకుంది. మోడీ ప్రకటన చేసే వరకు ఆగాలి. తాము కోరుకున్నట్లు ఇప్పుడే..ఈ క్షణమే చర్చ జరగాలని అనుకోవడం దుర్మార్గం తప్ప మరోటి కాదు. పార్లమెంటులో సమస్యలపై చర్చించకుండా, జారుకోవడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి.

# ముగ్గురు మంత్రులకు ఖమ్మం ప్రతిష్టాత్మకం

- ప్రచారంలో ముందున్న మంత్రి పొంగులేటి
- విభేదాలు రాకుండా జగ్రత్త పడ్డ అమాత్యులు



**ఖమ్మం, ఫిబ్రవరి 4 :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ముగ్గరు మంత్రులకు ప్రతిష్టాత్మకంగా మారాయి, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మలలు తమ ప్రాంతాల్లో పట్టుకోసం యత్నిస్తున్నారు. మంత్రి పొంగులేటి ప్రచారం ముందున్నారు. మున్సిపల్ ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. నామినేషన్ల ఉప సంహరణ పక్రియ ముగియడంతో పోటీలో ఉండే అభ్యర్థుల లెక్క తేలింది. చివరి రోజు ఆయా పార్టీలు తమ క్యాండేట్లకు బీ ఫామ్స్ అందజేయగా, టికెట్ ఆశించి భంగపడిన పలువురు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. మిగిలిన వారు రెబల్స్ గా మారి బరిలో నిలిచారు. ప్రధాన పార్టీలకు ఆయా పార్టీల గుర్తులు ఇవ్వగా, ఇండిపెండెంట్లకు ఆఫీసర్లు గుర్తులు కేటాయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇక రాఝకీయాలు వేడెక్కాయి. మంత్రి పొంగులేటి ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచార ఉధృతి పెంచారు. ఖమ్మం జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో ఒక్క చోట మాత్రమే వార్డు కౌన్సిలర్ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఏదులాపురం 15వ వార్డులో సీపీఎం, బీజేపీ అభ్యర్థులు తమ నామినేషన్లను విత్ డ్రా చేసుకోవడంతో కాంగ్రెస్ అభ్యర్థి తమ్మినేని మంగతాయి ఒక్కరే పోటీలో నిలిచారు. దీంతో ఆమె ఎన్నిక ఏకగ్రీవం అయింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, ఇల్లెందు, అశ్వారావు పేట మున్సిపాలిటీల్లో విత్ డ్రాల అనంతరం 106 డివిజన్లు, వార్డులకు 540 మంది బరిలో నిలిచారు. జిల్లాలోని మధిర, వైరా, సత్తుపల్లి, కల్లూరు, ఏదులాపురం మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరుగుతున్నా యి. మొత్తం 117 వార్డులకు 922 నామినేషన్లు దాఖలయ్యాయి. స్క్రూట్నీ తర్వాత 787 నామినేషన్లు చెల్లుబాటు అవుతాయని గుర్తించారు. మధిరలో 22 వార్డులకు 165 దాఖలు కాగా, గడు వు ముగిసేసరికి 95 మంది నామినేషన్లను ఉపసంహరించు కున్నారు. 70 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి 19 , బీఆర్ఎస్ తరపున17, సీపీఎం 3, సీపీఐ 1, జనసేన 5, బీజేపీ 19, స్వతంత్ర అభ్యర్థులు ఆరుగురు పోటీలో ఉన్నారు. కల్లూరు మున్సిపాలిటీలో 20 వార్డులకు మొత్తం 130 మంది నామినేషన్ దాఖలు చేశారు. 58 మంది ఉపసంహరణ చేసుకో గా, 72 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వీరిలో బీఆర్ఎస్ నుంచి 20 మంది, కాంగ్రెస్ నుంచి 20, బీజేపీ 16, బీఎస్పీ 3, ఇండిపెండెంట్లు 13 మంది పోటీ చేస్తున్నారు. ఏదులా పురం మున్సిపాలిటీలో 32 వార్డుల్లో 202 నామినేషన్లు వచ్చాయి. వాటిలో 15వ వార్డు ఎన్నిక ఏకగ్రీవం కాగా, మిగిలిన 31 వార్డుల్లో 108 మంది పోటీలో నిలిచారు. కాంగ్రెస్? తరపున 30 మంది, బీఆర్ఎస్? 23, సీపీఎం 7, బీజేపీ 24, సీపీఐ 11 వార్డుల్లో పోటీలో అభ్యర్థులను నిలిపాయి. 13 మంది ఇండిపెం డెంట్లుగా పోటీ చేస్తున్నారు. సత్తుపల్లిలో 23 వార్డుల్లో స్క్రూట్నీ తర్వాత 124 మంది పోటీలో నిలిచారు. వీరిలో 83 మంది బరిలో ఉండగా, 41 మంది విత్ డ్రా చేసుకున్నారు. కాంగ్రెస్ నుంచి 23, బీఆర్ఎస్ 22, బీజేపీ 22, జనసేన 4, సీపీఐ 2, సీపీఎం నుంచి ఒక్కరు, ఇండిపెండెంట్లు 9 మంది పోటీలో నిలిచారు. వైరా మున్సిపాలిటీలో 20 వార్డుల్లో మొత్తం 155 మంది నామినేషన్లు వేశారు. వీటిలో 75 మంది విత్ డ్రా చేసుకో గా, 80 మంది ఎన్నికల బరిలో నిలిచారు. ఇక్కడ కాంగ్రెస్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గాలు వేర్వేరుగా నామినేషన్లు దాఖలు చేశారు. చివరి రోజు భట్టి వర్గంలో 12 మందికి బీ ఫామ్స్ దక్కగా, మంత్రి పొంగులేటి వర్గంలో ఐదుగురికి, ఎంపీ రేణుకాచౌదరి వర్గంలో ఒకరికి బీఫామ్ ఇచ్చారు. ఒక వార్డులో సీపీఐ అభ్యర్థికి, మరొక వార్డులో సీపీఎం అభ్యర్థికి మద్దతిస్తూ కాంగ్రెస్ తరపున నామినేషన్లు వేయలేదు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, ఇల్లెందు, అ శ్వారావు పేట మున్సిపాలిటీల్లో విత్ డ్రాల అనంతరం 540 మం ది బరిలో నిలిచారు. వీరికి ఎన్నికల అధికారులు గుర్తులు కేటా యించారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్?లో 60 డివిజ న్లకు 354 మంది పోటీలో ఉన్నారు. అశ్వారావుపేట మున్సిపాలి టీలో 22 వార్డులకు 78 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.

# బీజేపీ అభ్యర్థులకు బూస్ట్

## ప్రచారం చేయనున్న పవన్ కళ్యాణ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 4 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరలో తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈనెల 7, 8 తేదీల్లో బీజేపీకి మద్దతుగా పవన్ ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు బిజెపి నేతలకు హామీ ఇచ్చారు. మంగళవారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ శాఖ అధ్యక్షుడు రామచందర్‌రావు.. పవన్ కల్యాణ్‌ను కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మున్సిపల్ ఎన్నికలు సహా పలు కీలక అంశాలపై ముగ్గురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా బీజేపీ తరఫున ప్రచారంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి, రామచందర్ రావు.. పవన్‌ను కోరారు. ఇందుకు పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని రామచందర్ రావు స్వయంగా వెల్లడించారు. మంగళవారం ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి పవన్ కల్యాణ్ గారిని కలవడం గౌరవంగా భావిస్తున్నా. తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలతో సహా ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా, అర్థవంతమైన చర్చలు జరిపాము. పవన్ కల్యాణ్ గారు భారతీయ జనతా పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున ప్రచారం చేయడానికి అంగీకరించారు' అని తెలిపారు. కాగా, రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11న ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత 13న ఫలితాలను వెల్లడించనున్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243, తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019 ప్రకారం ఈ ఎన్నికల పక్రియ కొనసాగనుంది. ఈ ఎన్నికల్లో మొత్తం 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకో నున్నారు. ఈ సారి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసి పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. బీజేపీ, జనసేన స్నేహపూర్వక పోటీ అంటూ ఈ మేరకు జనసేన పార్టీ ట్వీట్ చేసింది.

# ఉమ్మడి జిల్లాలో పురపోరులో జోరు

- బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి
- ఎక్కడిక్కడ ప్రచారంలో నేతలు బిజీ



**నిజామాబాద్, ఫిబ్రవరి 4 :** ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కుట్రలు, కుతంత్రాలతో ప్రతిపక్ష పార్టీ నాయకులను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి మున్సిపల్ ఎన్నికలే నాంది పలుకుతాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. పార్టీ అభ్యర్థులు ఐక్యతతో పనిచేసి ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. మున్సిపల్ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి వలసలు కొనసాగుతున్నాయనిమాజీ మంత్రి అన్నారు. తెలంగాణను బీడు భూమిగా మార్చిన కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. బీఆర్ఎస్‌తోనే నగర అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలు కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇదిలావుంటే పురపాలక ఎన్నికలకు భారత రాష్ట్ర సమితి పక్కా వ్యూహంతో దూసుకుని పోతోంది. ఉమ్మడి జిల్లాలో పురపాలక పీఠాలను కైవసం చేసుకునేందుకు ముఖ్య నేతలంతా రంగంలోకి దిగారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎదురైన అనుభవాలను క్రోడీకరించి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మాదిరిగానే అద్భుతమైన ఫలితాలు రాబట్టేందుకు పని చేయాలని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కీలకమైన నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటుగా ఆర్మూర్, బోధన్, భీంగల్ పురపాలక పీఠాలపై గులాబీ జెండాను ఎగురవేసేందుకు నేతలంతా రంగంలోకి దిగారు. మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తన నియోజకవర్గంలోని భీంగల్ మున్సిపాలిటీని స్వాధీనం చేసుకునేందుకు అడుగులు వేస్తున్నారు. గెలుపు గుర్రాలనే ఎంపిక చేసి బరిలోకి దింపారు. ఆర్మూర్‌లో వరుసగా గులాబీ జెండాను రెపరెపలాడించేందుకు ఆశన్నగారి జీవన్ రెడ్డి చురుగ్గా వార్డుల్లో కలియ తిరుగుతున్నారు. బోధన్‌లో షకీల్ దంపతులు విస్తృతంగా సమావేశాలు నిర్వహిస్తూ దూసుకు పోతున్నారు. నిజామాబాద్ నగరంలో మరోసారి సత్తా చాటేందుకు బిగాల గణెశిశ్ గుప్తా తనదైన శైలిలో వ్యూహాలను రచిస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో మొత్తం నాలుగు మున్సిపాలిటీలు ఉన్నాయి. కామారెడ్డి పురపాలక సంఘం లో వరుసగా మూడోసారి బీఆర్ఎస్ జెండాను ఎగిరేసేందుకు ప్రభుత్వ మాజీ విప్ గంప గోవర్ధన్ ప్రణాళికలు రచిస్తున్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి వీజీ గౌడ్‌తో సమన్వయం చేసుకుంటూ కార్యరంగంలో దూసుకు పోతున్నారు. అన్ని వార్డుల్లో కాంగ్రెస్, బీజేపీతో బలంగా తలబడే నాయకులకు కౌన్సిలర్ టికెట్లు కేటాయించి ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మైనార్టీ ఏరియాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఏర్పడిన అసంతృప్తిని అనుకూలంగా మార్చుకునేందుకు గంప గోవర్ధన్ పాటు పడుతున్నారు. ఎల్లారెడ్డిలోనూ సగానికి ఎక్కువ సీట్లు గెలిచి బీఆర్ఎస్ జెండాను మరోసారి ఎగిరేసేందుకు జాజాల సురేందర్ ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు. బాన్సువాడలో పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి పురపాలక ఎన్నికల ద్వారా గట్టి సమాధానం ఇచ్చేందుకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నాయకత్వంలో బీఆర్ఎస్ శ్రేణులు బలంగా పని చేస్తున్నాయి. బిచ్కుంద మున్సిపాలిటీలో తొలిసారి ఎన్నికలు జరుగుతుండటంతో బీఆర్ఎస్ నేతలంతా కౌన్సిలర్‌గా పోటీ చేసి విజయం సాధించేందుకు భారీగా ఉత్సాహం చూపుతున్నారు. ఈ ఎన్నికలను మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే సవాల్‌గా తీసుకుని పని చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ పార్టీల గుర్తులపై ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ పోరులో కారు గుర్తుతో ప్రజల్లోకి బలంగా వెళ్లి వారి మద్ధతును కూడగట్టేందుకు బీఆర్ఎస్ నేతలంతా ప్రయత్నాలు మొదలు పెట్టారు.



# పులి జాడలతో జనం బెంబేలు

## అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

**జనగామ, ఫిబ్రవరి 4 :** పెద్దపులి సంచారం ఇప్పుడు మూడు జిల్లాల వాసులను భయాందోళనకు గురి చేస్తోంది. సిద్దిపేట, యాదాద్రి, జనగామ జిల్లాల సరిహద్దుల్లో తిరుగుతున్నట్లుగా గుర్తించారు. జనగామ మండలంలోని సిద్దెంకి, పెంబర్తి, పెద్దరాంచర్లలో పెద్దపులి సంచరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. యాద్రాది భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామ మీదుగా పెద్దపులి జనగామకు ప్రవేశించినట్లు రైతులు ఆటవీశాఖ, పోలీసులు సమాచారం అందించారు. దీంతో అధికారులు ఆయా గ్రామాలకు వెళ్లి పులి పాదముద్రలను సేకరించారు. వ్యవసాయ బావుల ప్రాంతాల్లో సంచరిస్తూ ఉండోచ్చని కావున వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. జగదేవ్‌పూర్ మండలం దౌలాపూర్ అటవీ ప్రాంతం నుంచి బయటకు వచ్చిన పెద్దపులి వరుస గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. తాజాగా ఈ పులి యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బసంతపూర్ సమీపంలో ఓ లేగదూ డపై దాడి చేసి చంపేసినట్లు అటవీ శాఖ అధికారులు నిర్ధారించారు. పులి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్న అధికారులు, తాజాగా జనగామ జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామ పరిసరాల వైపు పులి వెళ్లినట్లు పాద ముద్రల ఆధారంగా గుర్తించారు. ఘటనా స్థలాల్లో అటవీ శాఖ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. పులి ప్రయాణించే మార్గాల్లో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశా రు. పులి సంచారం కారణంగా సరిహద్దు గ్రామాల ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

# మోహన్‌బాబు వర్సిటీలో విద్యార్థి ఆత్మహత్య

## సమగ్ర విచారణకు సిఐటియు డిమాండ్

**తిరుపతి, ఫిబ్రవరి 4 :** సినీనటుడు మోహన్ బాబు యూనివర్సిటీలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థి బాలాజీ ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు నేతలు రుయా ఆసుపత్రికి వెళ్లి విద్యార్థి యువ నాయకులను పరామర్శించారు. అనంతరం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మురళి మాట్లాడుతూ గత కొంతకాలంగా విద్యార్థులు, తల్లిదండ్రుల పట్ల యూనివర్సిటీ యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు వివాదాస్పదంగా మారిన నేపథ్యంలో. ఓ విద్యార్థి మరణం పలు అనుమానాలను కలిగిస్తోందని అన్నారు. పోలీసులు నిష్పాక్షికంగా దర్యాప్తు జరిపి నిజా నిజాలు వెల్లడి చేయాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులకు కడుపు శోకాన్ని మిగల్చకుండా రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని కందారపు మురళి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



## అన్నారంలో పశు వైద్య శిబిరం

**రామారెడ్డి, రాజముద్ర న్యూస్ :** మండలంలోని అన్నారం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంఘం మరియు పశుసంవర్ధక శాఖ ల సంయుక్త ఆధ్వర్యంలో పాడి పశువులలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. మండల పశు వైద్యాధికారి డా. రాంచందర్, పాల్వంచ మండల పశువైద్యాధికారి డా. హేమశ్రీ లు చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.రాంచందర్ మాట్లాడుతూ కృత్రిమ గర్భధారణ వల్ల మేలు జాతి దూడలు పుడతాయని ప్రస్తుతం కచ్చితంగా ఆడదుడా పుట్టే విధంగా అభివృద్ధి పరిచిన వీర్య నాలికలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పాడి రైతులు తమ పశువులు సకాలంలో చూడి కట్టేలా చూసుకోవాలని, అధిక పాల దిగుబడికి లవణ మిశ్రమము, కాల్షియం టానిక్ లాంటివి వాడాలని సూచించారు. పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో 12 సాధారణ చికిత్సలు, 45 గర్భకోశ వ్యాధుల చికిత్సలు, 3 కృత్రిమ గర్భధారణలు నిర్వహించినట్లు మరియు 15 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించినట్లు మండల పశు వైద్యాధికారి డా. రాంచందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపేట్ విఎల్ఓ శ్రీనివాసరావు, నారాయణ జె వి ఓ, రమేష్ విఎ, సిబ్బంది ఆంజనేయులు, బాలమణి, స్వామి, స్థానిక గోపాలమిత్ర దశరథ్, గోపాలమిత్ర పర్యవేక్షకుడు కృష్ణ మరియు గ్రామానికి చెందిన పాడి రైతులు పాల్గొన్నారు.




## వివక్షలేని సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** సామాజిక న్యాయం, వివక్ష లేని సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ సామాజికపరంగా వివక్షతో కూడిన సమాజంలో మార్పు రావాలన్న సదుద్దేశంతో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4వ తేదీన తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ సమానత్వం, న్యాయం, గౌరవం కోసం నిలబడాలని, ఏరూపంలోనైనా అన్యాయని ఎప్పుడూ సమర్థించవద్దని కలెక్టర్ సూచించారు. భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో విలువలతో కూడిన రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని, రాజ్యాంగ సూత్రాలను సమర్థిస్తూ న్యాయమైన, సామరస్య పూర్వకమైన, సాధికారత కలిగిన తెలంగాణ, భారతదేశం కోసం కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్, జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డిఆర్ఓ మంగీలాల్, ఆర్డీఓ వాసు చంద్ర, డిబిసిడిఓ మాధవ రెడ్డి లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## చిట్కూల్‌లో బిఆర్ఎస్ నాయకుడు సోమిరెడ్డి ఎన్నికల ప్రచారం

**పటాన్ చెరువు, రాజముద్ర న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కూల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున మల్లెపల్లి సోమి రెడ్డి విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం ద్వారా 4వ, 5వ, 6వ వార్డులను కవర్ చేస్తూ ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ప్రజల అభిప్రాయాలను వినడం, వారికి భరోసా ఇవ్వడమే లక్ష్యంగా ఈ ప్రచారం సాగింది. ఈ సందర్భంగా 4వ వార్డు ప్రతినిధి శ్రీశైలం యాదవ్ , 5వ వార్డు ప్రతినిధి డి. పుణ్యతి ప్రశాంత్, 6వ వార్డు ప్రతినిధి బి. వెంకటేష్ ల తో కలిసి ఆయా వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. మల్లెపల్లి సోమి రెడ్డి తో పాటు తెల్లాపూర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ శ్రీశైలం యాదవ్ , మాజీ వార్డు సభ్యుడు సాగర్ , జీహెచ్ఎంసీ సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్వర్ , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొని ప్రచారాన్ని మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు.

## స్కూళ్లల్లో పిల్లలతో వెట్టిపై వార్తా కథనాలు

### మానవహక్కుల కమిషన్ సుమోటో కేసు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 :** విద్యార్థులే.. స్వీపర్లు అనే వార్తా కథనాన్ని ఆధారంగా తీసుకొని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా విచారణ స్వీకరించింది. ఎయిడెడ్ పాఠశాలల్లో స్వీపర్లు అందుబాటులో లేకపోవడం కారణంగా, 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులను ఊడ్చడం, చెత్త మోసుకెళ్లడం, మెట్లు తుడవడం వంటి శుభ్రపరిచే మరియు ఇతర పనులు చేయించడంతో పాటు, తిరస్కరించిన విద్యార్థులను బెదిరించడం మరియు శారీరక శిక్షలు విధించడం జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని కమిషన్ గమనించింది. ఇవి బాలల హక్కులకు తీవ్ర భంగం కలిగించడమే కాకుండా, విద్యా హక్కు చట్టం, 2009 మరియు బాలల సంరక్షణ మరియు రక్షణ చట్టం, 2015 నిబంధనలకు విరుద్ధమని కమిషన్ అభిప్రాయపడింది. తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి మరియు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి వారల సవివర నివేదికలు 24వ తేదీలోపు సమర్పించవలసిందిగా ఆదేశించింది.

# మంచినీటి చేపల సాగులో సరికొత్త విప్లవం

## సీఐఎఫ్ఏను సందర్శించిన తెలంగాణ మీడియా బృందం

**హైదరాబాద్, రాజముద్ర న్యూస్:** మంచినీటి చేపల పెంపకంలో వస్తున్న ఆధునిక మార్పులు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకునేందుకు తెలంగాణ మీడియా ప్రతినిధుల బృందం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లోని కేంద్ర మంచినీటి ఆక్వాకల్చర్ సంస్థను (సీఐఎఫ్ఏ) సందర్శించింది. పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ అధ్యయన పర్యటనలో భాగంగా మూడో రోజు మీడియా ప్రతినిధులు ఈ ప్రతిష్టాత్మక పరిశోధనా కేంద్రానికి వెళ్లారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ప్రమోద్ కుమార్ సాహు మీడియాతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మంచినీటి చేపల సాగును లాభసాటిగా మార్చేందుకు సీఐఎఫ్ఏ చేస్తున్న కృషిని వివరించారు. ముఖ్యంగా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే పద్ధతులపై ఇక్కడ





నిరంతరం పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం శాస్త్రవేత్తలు చేపల ప్రజననం, వ్యాధి నిరోధక శక్తి కలిగిన రకాల అభివృద్ధి, జన్యుపరమైన మార్పుల ద్వారా చేపల ఎదుగుదలను పెంచడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మీడియా ప్రతినిధులు బయోఫ్లోక్ యూనిట్లను, అలంకార చేపల హ్యాచరీలను, గాలిని పీల్చుకునే చేపల రకాల పెంపక కేంద్రాలను పరిశీలించారు. ఆధునిక హ్యాచరీల నిర్వహణ ద్వారా నీటి వినియోగాన్ని ఎలా తగ్గించవచ్చో శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా చూపించారు. ముఖ్యంగా బయోఫ్లోక్ పద్ధతిలో చేపల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, దాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని, ఇది చిన్నకారు రైతులకు ఎంతో మేలు చేస్తుందని వివరించారు. భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐకార్) పరిధిలో పనిచేస్తున్న ఈ సంస్థ, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్తోంది. శాస్త్రవేత్తల పరిశోధనలు, క్షేత్రస్థాయిలో అందుతున్న ఫలితాల పట్ల మీడియా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రమోద్ కుమార్ సాహు, డాక్టర్ జే. కే. సుందరాయ్, డాక్టర్ పీ.సీ. దాస్, తెలంగాణ మీడియా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## సమరసంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల పరిశీలకులు జీ రవి



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** ఎన్నికల నిబంధనల మేరకు ప్రజాస్వామ్యబద్ధంగా, సామరస్యంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేలా సహకరించాలని వికారాబాద్ జిల్లా ఎన్నికల పరిశీలకులు జి. రవి అన్నారు. బుధవారం వికారా బాద్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సి పల్ బరిలో పాల్గొంటున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళి, ప్రచార సరళి, వివిధ అనుమతులు, ఎన్నికల్లో అభ్యర్థులు ఖర్చు చేస్తున్న వివరాల సమర్పణ తదితర అంశాలపై చేపడుతున్న అవగాహన కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎన్నికల పరిశీలకులు జి.రవి పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఎన్నికల బరిలోకి దిగారని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా ఎన్నికల నిర్వహించుకునేలా అందరి సహకారం అవసరం అన్నారు. అభ్యర్థులు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించుకునేందుకు అదేవిధంగా మైకుల వినియోగానికి కూడా ముందస్తుగానే అనుమతులు పొందాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. ప్రార్థన స్థలాల్లో ప్రచారం చేయకూడదని, వ్యక్తిత్వాన్ని అవమానపరిచే విధం గా ప్రచారాలు నిర్వహించకూడదని ఆయన అభ్యర్థులకు సూచించారు. రాజకీయ పార్టీలతోపాటు స్వతంత్రంగా పోటీచేసే అభ్యర్థులకు కూడా అన్ని నిబంధనలను వర్తిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ఓటర్లందరికి బూతు స్థాయి అధికారుల ద్వారా ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వెళ్లే క్రమంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 17 గుర్తింపు కార్డుల్లో ఏదేని ఒక కార్డును పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చేలా అభ్యర్థులు ప్రచార కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు తెలియజేయాలని ఆయన తెలిపారు. పోలింగ్ కు 48 గంటల ముందుగానే ప్రచారాలు పూర్తి చేసుకోవాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికలు పూర్తి అయిన 45 రోజుల లోపు ఎన్నికల్లో ఖర్చు చేసిన పూర్తి వివరాలను సమర్పించాలని లేనిపక్షంలో గెలిచిన అభ్యర్థుల ఎన్నికను రద్దు చేయడం జరుగుతుందనే విషయాన్ని అభ్యర్థులు గుర్తించాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## రామచంద్రాపురంలోని హిందూ స్మశాన వాటికలో అభివృద్ధి ఒకే వైపు మాత్రమేనా?

### బీఎస్పి ఇంచార్జి సుంకు వినయ్ కుమార్




**పటాన్‌చెరువు, రాజముద్ర న్యూస్:** పటాన్ చెరువు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రపురం డివిజన్ లో బుధవారం రోజు మేయర్ గద్వాల విజయలక్ష్మి పలు అభివృద్ధి కార్యక్రమాల నేపథ్యంలో పర్యటన జరిగింది.రామచంద్రాపురంలోని హిందూ స్మశాన వాటికలో అభివృద్ధి కేవలం ఒకే వైపు జరుగుతుందని, రెండవ వైపు ఎటువంటి అభివృద్ధి లేదన్న సంగతి, ఈరోజు రామచంద్రపురం కి విచ్చేసిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కి వివరించిన బి.ఎస్.పి పటాన్ చెరువు అసెంబ్లీ ఇన్చార్జ్ సుంకు వినయ్ కుమార్ . స్మశాన వాటిక లోని రెండవ వైపు షెడ్లు, మరుగుదొడ్ల నిర్మాణానికి గతం లో 12 లక్షల రూపాయల నిధులు మంజూరు అయినప్పటి కీ, ఇప్పటివరకు ఎటువంటి పని ప్రారంభించలేదన్న సంగతి కూడా మేయర్‌కి వివరించిన వినయ్ కుమార్. రెండవ వైపు అభివృద్ధి పనులు త్వరగా ప్రారంభించేలా చూడాలని మేయర్ కి సుంకు వినయ్‌కుమార్ వినతి పత్రం ఇచ్చారు. పాత రామచంద్రపురంలోని మూడవ వార్డులో చాలా రోజుల నుండి డ్రైనేజీ నాలా పూర్తిగా బ్లాక్ అవ్వడంతో దాదాపుగా 50 కుటుంబాలు చాలా ఇబ్బంది పడుతున్నారని. జనవరి 22 నుండి జిహెచ్ఎంసి ఆఫీసుకు వెళ్లినా ఏ అధికారి కూడా ఇప్పటివరకు స్పందించలేదని మేయర్ కి వివరించిన వినయ్ కుమార్. అందుకు సానుకూలంగా స్పందించిన మేయర్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగానికి వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని చెప్పారు. గతంలో బి ఆర్ ఎస్ పార్టీ, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పటికీ కూడా క్రింది స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు సవ్యంగా జరగడంలేదని బిఎస్పీ నేత సుంకు వినయ్ కుమార్ విమర్శించారు.



## అవినీతిని పెంపొందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**సూర్యాపేట, రాజముద్ర న్యూస్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధిని మరిచి అవినీతిని,అక్రమాలను పెంపొందిస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 39, 41 వార్డుల్లో అభ్యర్థుల తరుపున బుధవారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో సూర్యాపేట పట్టణం వేల కోట్ల రూపాయలతో ఎంతో అభివృద్ధి జరిగిందని చెప్పారు. ఇప్పుడు ఆ అభివృద్ధిని మరిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అవినీతి,అక్రమాలకు పాల్పడుతూ అట్టి డబ్బుతో జల్సాలు చేస్తున్నారు తప్ప ప్రజలకు చేసినది ఏమీ లేదని విమర్శించారు.అందుకోసం మరోసారి సూర్యాపేట పట్టణం అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రతి ఒక్కరు కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి తీరాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 39 వ వార్డు అభ్యర్థి దంతాల సాయిప్రియ సందీప్, ఉప్పల ఆనంద్, పుట్ట కిషోర్,వెంపటి సురేష్ 41 వ వార్డు అభ్యర్థి ఢిల్లీ పావని ఉపేందర్, నాయకులు గోపగాని వెంకట నారాయణ గౌడ్,ఉప్పల ఆనంద్, పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ,6 వార్డ్ కౌన్సిలర్ కట్కూరి కార్తీక్ రెడ్డి వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## వల్లపు దాసు సాయి కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్ :** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం సూర్యాపేట మున్సిపల్ 24వ వార్డు అభ్యర్థి వల్లపు దాసు సాయి కుమార్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ఓటర్లను కోరారు. బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో సిపిఎం అభ్యర్థి వల్లపు దాసు సాయికుమార్ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట వన్ టౌన్ పరిధిలో కార్మికులు, సంఘటిత అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గత 20 సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసిన కార్మిక నాయకుడు సాయికుమార్ అన్నారు. సాయికుమార్ గెలిస్తే 24వ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని అన్నారు. అవినీతి రహిత పాలన కమ్యూనిస్టుల ద్వారానే సాధ్యమన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా పనిచేసే కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపిస్తే ప్రజా సమస్యలను మున్సిపల్ కౌన్సిల్ లో గల మెత్తుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం 24వ వార్డు అభ్యర్థి వల్లపు దాసు సాయికుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, మద్దెల జ్యోతి, పట్టణ కమిటీ సభ్యులు షేక్ సైదులు, నాయకులు ఆశాలు, కవిత, మంజుల, రేణుక పాల్గొన్నారు.



## ఉత్తర జపాన్‌లో తీవ్ర హిమపాతం

**జపాన్ :** జపాన్‌లోని అనేక ప్రాంతాలను భారీ హిమపాతం ముంచెత్తింది. గత రెండు వారాలుగా ఉత్తర జపాన్‌లో కురుస్తున్న భారీ మంచు కారణంగా దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 35 మంది మరణించారని.. 300 మందికి పైగా గాయాలపాలయ్యారని అధికారులు వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో ఏకంగా 72 అంగుళాల మేర మంచు పేరుకుపోయినట్లు తెలిపారు. అతిశీతల వాతావరణం కారణంగా గుండెపోటు మరణాలు కూడా అధికసంఖ్యలో నమోదవుతున్నాయన్నారు. జపాన్ ప్రభుత్వ ప్రధాన ప్రతినిధి మాట్లాడుతూ.. భారీగా మంచు పేరుకుపోవడంతో దేశవ్యాప్తంగా రవాణా వ్యవస్థతో పాటు ఇతర ప్రజాసేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. పలు ప్రాంతాల్లో కొండ చరియలు విరిగి పడుతుండడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. మంచును తొలగించడానికి టాస్క్‌ఫోర్స్ బృందాలను నియమించామన్నారు. ఇంత అధికంగా మంచు కురవడం గత 40 ఏళ్లలో ఇదే మొదటిసారని.. రానున్న రోజుల్లో హిమపాతం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని తెలిపారు.



## ఎప్‌స్టీన్ ఫైల్స్ వల్లే బిల్‌గేట్స్‌తో బంధం ముగిసింది: మిలిందా

**యూఎస్ :** ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం దర్యాప్తులో మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌కు సంబంధించిన పలు విషయాలు వెల్లడవడంపై ఆయన మాజీ భార్య మిలిందా స్పందించారు. బిల్‌గేట్స్ ఇతర మహిళలతో సన్నిహితంగా ఉన్నట్లు తెలియడంతో తీవ్రమైన మానసిక క్షోభను అనుభవించానని అన్నారు. ఆ కారణంగానే తమ వైవాహిక జీవితానికి ముగింపు పలికినట్లు తెలిపారు. తన జీవితంలో ఆ సమయం చాలా బాధాకరమైనదని మిలిందా పేర్కొన్నారు. తమ బంధాన్ని కాపాడుకోవడానికి కావాల్సిన విలువలను బిల్‌గేట్స్ నిలబెట్టుకోకపోవడం వల్లే ఆయనతో విడాకులు తీసుకున్నట్లు తెలిపారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో బిల్‌గేట్స్ గురించి బయటకు వచ్చిన విషయాలపై ఆయనే సమాధానం చెప్పుకోవాలని, తాను కాదని వ్యాఖ్యానించారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో బాధితులుగా ఉన్న మహిళలకు న్యాయం లభిస్తుందని ఆశిస్తున్నానన్నారు. మూడు దశాబ్దాల వివాహ బంధానికి స్వస్తి పలుకుతూ బిల్‌గేట్స్ - మిలిందా దంపతులు 2021లో విడాకులు తీసుకున్నారు. వీరికి 20 ఏళ్లకు పైబడిన ముగ్గురు పిల్లలున్నారు. అయితే, ఎప్‌స్టీన్‌తో గేట్స్‌కు సంబంధాలు ఉండడం నచ్చని మిలిందా ఆయన నుంచి విడాకులు తీసుకుందని ప్రముఖ పత్రిక వాల్ స్ట్రీట్ జర్నల్ అప్పట్లో ఓ కథనంలో పేర్కొంది. అమెరికా న్యాయశాఖ ఇటీవల విడుదల చేసిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లోనూ గేట్స్ రష్యన్ మహిళలతో లైంగిక సంబంధాలు నెరిపాడని.. అందువల్లే ఆయన సుఖవ్యాధుల బారిన పడ్డారని ఎప్‌స్టీన్ ఆరోపణలు చేశాడు. ఈ విషయం బయటపడకుండా ఉండేందుకు ఆయన తన భార్య మిలిందాకు రహస్యంగా ఇచ్చేందుకు యాంటీబయాటిక్స్ తనను అడిగారని తెలిపాడు. కాగా ఈ ఆరోపణలను గేట్స్ బృందం తీవ్రంగా ఖండించింది. ఇవి పూర్తిగా అసంబద్ధమైనవని పేర్కొంది.



## మీరు నవ్వినట్లు ఎప్పుడూ చూడలేదు

### మహిళా జర్నలిస్ట్‌తో ట్రంప్

**యూఎస్ :** అమెరికా అధ్యక్ష భవనంలోని ఓవల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. సీఎన్ఎన్ ఛానల్‌కు చెందిన ఓ రిపోర్టర్‌పై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణంలో కొత్తగా విడుదలైన పత్రాల గురించి సీఎన్ఎన్ ఛానల్‌కు చెందిన కైట్లాన్ కొల్లిన్స్ అనే రిపోర్టర్ ట్రంప్‌ను ప్రశ్నించారు. దీంతో ఆగ్రహానికి గురైన అమెరికా అధ్యక్షుడు 'నువ్వో చెత్త రిపోర్టర్‌వి' అంటూ ఆమెను విమర్శించారు. "నేను పదేళ్లుగా మిమ్మల్ని చూస్తున్నాను. ఇప్పటివరకు ఒక్కసారి కూడా నవ్వినట్లు చూడలేదు. మీలాంటి వాళ్ల వల్లే సీఎన్ఎన్ ఛానల్ రేటింగ్ పడిపోతుంది. మీరు ఎప్పుడూ నిజాలు చెప్పరని మీకు బాగా తెలుసు. అందుకే ఎప్పుడూ సీరియస్‌గా ఉంటారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో నాతో సహా ఇతరుల పేర్లను కుట్ర పూరితంగా విడుదల చేశారు. ఇప్పుడు ఇటువంటి విషయాల గురించి కాకుండా దేశం గురించి ఆలోచిస్తే అందరికీ మంచిది" అని ట్రంప్ రిపోర్టర్‌ని ఉద్దేశించి అన్నారు. ఈ మీడియా సమావేశానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం దర్యాప్తునకు సంబంధించి అమెరికా న్యాయశాఖ ఇటీవల మరిన్ని పత్రాలను విడుదల చేసింది. అందులో మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్, ఎలాన్ మస్క్, బ్రిటన్ మాజీ యువరాజు ఆండ్రూ, బిల్ గేట్స్, పాప్ స్టార్ మైఖేల్ జాక్సన్‌ల ప్రస్తావన, వారికి సంబంధించిన ఫొటోలు ఉన్నాయి. అయితే, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సంబంధించిన ఫొటోలు మాత్రం ఎక్కడా కనిపించలేదు. దీనిపైనే తాజాగా జరిగిన విలేకరుల సమావేశంలో రిపోర్టర్ అమెరికా అధ్యక్షుడిని ప్రశ్నించారు.

# ప్రభుత్వం భయపడుతోంది

### నరవణె పుస్తకంపై ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ :** భారత సైన్యం మాజీ అధిపతి ఎం.ఎం.నరవణె పుస్తకంలోని ఓ అంశంపై వివాదం కొనసాగుతోంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. ఆ పుస్తకం చదివితే చైనా మన సరిహద్దుల్లోకి వచ్చినప్పుడు మన దేశ నాయకత్వం దానిపై ఎలా స్పందించిందనే విషయం బయటపడిపోతుందని ప్రభుత్వం భయపడుతోందన్నారు. అందుకే తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ఈ విషయంపై పార్లమెంటులో మాట్లాడనీయకుండా చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. భాజపా నాయకులు మాట్లాడేటప్పుడు కూడా పుస్తకాలు, పత్రికల గురించి ప్రస్తావిస్తారన్నారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షమైనా తమ అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తం చేసేవి. కానీ, ఇప్పుడు ఓ వ్యక్తి అభిప్రాయాన్ని మాత్రమే ముందుకు తీసుకొస్తున్నారని విమర్శలు చేశారు. వారికి సంబంధించి ఏ విషయాలు బయటపడతాయోనని ప్రభుత్వం భయపడుతోందన్నారు. అందుకే ఆ పుస్తకం ప్రచురణకు అనుమతించడం లేదని ఆరోపించారు.

### నరవణె పుస్తకాన్ని ప్రదర్శించిన రాహుల్..

ఇంకా ప్రచురణ కాని నరవణె రాసిన పుస్తకాన్ని విపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటు ప్రాంగణంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నేడు ప్రధాని మోదీ లోక్‌సభకు వస్తారని తాను అనుకోవడం లేదన్నారు. ఒకవేళ మోదీ వస్తే.. తానే స్వయంగా ఆయన వద్దకువెళ్లి ఈ పుస్తకాన్ని అందజేస్తానన్నారు.





### నాకు ద్రోహం చేసిన స్నేహితుడు: రాహుల్

పార్లమెంటు ప్రాంగణంలో ఓ అనూహ్య ఘటన చోటుచేసుకుంది. రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టుల మధ్య చిన్న వాగ్వాదం జరిగింది. పార్లమెంటు ద్వారం వద్ద విపక్ష ఎంపీలు నిరసన తెలుపుతున్నారు. అదే సమయంలో కేంద్ర మంత్రి అటుగా రాగా.. 'ఇదిగో ఇక్కడ ఓ ద్రోహి నడుచుకుంటూ వెళ్తున్నాడు' అంటూ రాహుల్ విమర్శలు చేశారు. ఈ క్రమంలో బిట్టుకు కరచాలనం చేయడానికి ముందుకొస్తూ.. "ద్రోహి స్నేహితుడా" అంటూ చురకలంటించారు. నువ్వు తిరిగి (కాంగ్రెస్‌లోకి) వస్తావంటూ ఎద్దేవా చేశారు. దీనికి కేంద్ర మంత్రి గట్టి కౌంటర్ ఇచ్చారు. రాహుల్‌తో కరచాలనం చేసేందుకు నిరాకరిస్తూనే.. 'మీరు దేశానికి ద్రోహం చేశారు' అని వ్యాఖ్యానించారు. గతంలో కాంగ్రెస్ నుంచి మూడుసార్లు ఎంపీగా గెలిచిన బిట్టు.. 2024 ఎన్నికల ముందు భాజపాలో చేరారు.

## గేమ్‌లో చివరి టాస్క్ సూసైడ్

### ముగ్గురు అక్కాచెల్లెళ్ల ఆత్మహత్య కేసులో తండ్రి

**గాజియాబాద్ :** ఆన్‌లైన్ గేమ్‌కు బానిసలైన గాజియాబాద్‌లో ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఆత్మహత్య చేసుకోవడం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ ఘటనకు కొరియన్ గేమింగ్ యాప్‌నకు సంబంధం ఉందని తెలుస్తోంది. ఆ ఆన్‌లైన్ ఆటలో ఆత్మహత్యే చివరి టాస్క్ అని బాలికల తండ్రి మీడియాకు వెల్లడించారు. "రెండున్నరేళ్లుగా మా ముగ్గురు పిల్లలు ఈ గేమ్ ఆడుతున్నారు. దీంతో వీరు క్రమక్రమంగా కుటుంబానికి దూరమవుతూ వచ్చారు. ఎప్పుడూ ఫోన్లు పట్టుకొని వారి గదుల్లోనే ఉండేవారు. వారిలో ఒకరు ఇన్‌స్ట్రక్టర్‌గా ఉంటే.. మిగతా ఇద్దరు ఆదేశాలు పాటించేవారు. వారి ఫోన్లలో చివరి టాస్క్ సూసైడ్ అని ఉందని దర్యాప్తు అధికారులు మాకు చెప్పారు" అని మీడియాకు వెల్లడించారు. ఆ బాలికలు కింద పడిపోవడాన్ని తాను ప్రత్యక్షంగా చూసినట్లు పక్క ఫ్లాట్ వ్యక్తి వెల్లడించారు. " రెండు గంటల సమయంలో నేను నిద్ర పోవడానికి ముందు బాల్కనీలోకి వచ్చాను. అప్పుడు ఆ అక్కాచెల్లెళ్లు బాల్కనీలోనే ఉన్నారు. కానీ అక్కడ కూర్చున్నది ఎవరో నాకు అర్థం కాలేదు. వారు దూకేందుకు ప్రయత్నిస్తున్నట్టు అనిపించింది. తొలుత ఒక అమ్మాయి రెయిలింగ్‌పై కూర్చున్న మరో అమ్మాయిని తోసింది. భార్యాభర్తలేమో అనుకున్నాను. నేను



ఆ ఇంటి సభ్యులను అప్రమత్తం చేసేలోపే ఒకరి తర్వాత ఇంకొకరు దూకారు. వెంటనే నేను పోలీసులు, అంబులెన్స్‌కు ఫోన్ చేశాను. కానీ అంబులెన్స్ గంట తర్వాత వచ్చింది" అని ఆ వ్యక్తి వెల్లడించారు. ఈ ఆత్మహత్యకు ముందు ముగ్గురు బాలికలు తమ గదిలోకి వెళ్లి బోల్ట్ పెట్టుకున్నారు. తర్వాత గది నుంచి బాల్కనీకి వచ్చి ఒకరి తర్వాత ఒకరు కిందకు దూకేశారు. వారి కేకలు, వారు నేలపై పడిన శబ్దాలతో అపార్ట్‌మెంట్‌లోని వారు, సెక్యూరిటీ పరిగెత్తుకు వచ్చారు. శబ్దం వచ్చిన వైపు వెళ్లగా ముగ్గురు నేలపై రక్తపుమడుగులో కనిపించారు.

## ఎక్స్‌ప్రెస్ వేపై గ్యాస్ ట్యాంకర్ బోల్తా

### 12 గంటలకు పైగా నిలిచిపోయిన వాహనాలు

**రాయఘఢ్ :** ముంబయి–పుణె ఎక్స్‌ప్రెస్ వేపై గ్యాస్ ట్యాంకర్ బోల్తా పడడంతో 12 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. మంగళవారం సాయంత్రం రాయఘఢ్ జిల్లా అదోషి టన్నెల్ వద్ద ముంబయి–పుణె ఎక్స్‌ప్రెస్ వేపై వెళ్తున్న గ్యాస్ ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా పడింది. దాని నుంచి భారీగా గ్యాస్ లీక్ అవుతుండడంతో అధికారులు ఎక్స్‌ప్రెస్ వేకు కొంత దూరంలో వాహనాలను నిలిపివేశారు. దీంతో వందలాదిమంది ప్రయాణికులు 18 గంటలకు పైగా ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు. మంగళవారం సాయంత్రం ఘటన జరిగితే జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం అర్ధరాత్రి ఘటనా స్థలానికి చేరుకుందని ప్రయాణికులు ఆరోపించారు. 18 గంటలుగా ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడంతో ఆహారం, వాష్‌రూమ్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. కాగా, దీనిపై అధికారులు స్పందిస్తూ.. ట్యాంకర్ నుంచి భారీగా గ్యాస్ విడుదలవుతోందని, అది పేలే అవకాశం ఉండడంతో.. ప్రజల భద్రత దృష్ట్యా వాహనాలను నిలిపివేశామన్నారు. ఇప్పటివరకు



ట్యాంకర్ నుంచి 50 శాతం గ్యాస్ మాత్రమే విడుదలయ్యిందని.. మిగిలిన గ్యాస్‌ను తొలగించేందుకు నిపుణులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. సాయంత్రానికల్లా ట్రాఫిక్‌ను క్లియర్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రహదారులపై రద్దీ పెరగడంతో వాహనాలను పాత ముంబయి–పుణె హైవే వైపు మళ్లించినట్లు తెలిపారు.

## టీవీ చూడటంలో చిన్నాపెద్దా మధ్య తేడాలు


**స్వీడన్ :** కుటుంబంలో పెద్ద కుమారులు, కుమార్తెలు పెరిగే తీరుకూ చిన్నవాళ్లు పెరిగే తీరుకూ తేడాలుంటాయి. జ్యేష్ఠ సం తానం వివిధ అంశాల్లో ముందుంటారు. తమ్ముళ్లు, చెల్లెళ్లకన్నా పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధిస్తారు, పెద్దయ్యాక ఉన్నత స్థాయి మేనేజర్లుగా రాణిస్తారు. దీనికి తేడాలేమిటో తెలుసుకోవాలని ఆస్ట్రేలియా, అమెరికాల్లోని శాస్త్రవేత్తలు పరిశోధన జరిపారు. మొదట ఆస్ట్రేలియాలో 2–15 ఏళ్ల మధ్య వయసులోని 5,500 మంది పిల్లలపై అధ్యయనం జరిపారు. వారి దిన చర్యలో నిద్ర, పాఠశాల చదువు, నైపుణ్యాలు, సృజనాత్మక తను పెంచే కార్యకలాపాలు, టీవీ–వీడియో వీక్షణం, వ్యాయా మంగా విభజించి పరిశీలించారు. పుస్తక పఠనం, హోం వర్కు చేయడం, గిటార్ వంటి సంగీత వాద్య అభ్యాసం, లూడో, మోనోపలీ, వైకుంఠపాళి ఆడటాన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమా లుగా పరిగణించారు. అధ్యయనానికి ఇద్దరు ముగ్గురు పిల్లలు న్న కుటుంబాలను ఎంచుకున్నారు. అమెరికాలోనూ ఇదే విధంగా అధ్యయనం జరిపారు. జ్యేష్ఠ సంతానంకన్నా రెండో, మూడో బిడ్డలు వారానికి గంట నుంచి గంటన్నరసేపు ఎక్కువ గా టీవీ చూడటం, వీడియో గేమ్స్ ఆడటం చేస్తున్నారని తేలిం ది. 10–14 ఏళ్ల పిల్లల్లో ఇది స్పష్టంగా కనిపించింది. చదువు,




వ్యాయామాల్లో పెద్దవారికీ చిన్నవారికీ తేడా లేదు. పుస్తక పఠనం, నైపుణ్యాన్ని పెంచే బోర్డు క్రీడలు ఆడటంలో చిన్నవాళ్లు జ్యేష్ఠులకన్నా తక్కువ సమయం వెచ్చించారు. ఇది వారి విద్యా నైపుణ్యాల అభివృద్ధికి విఘాతం కలిగిస్తోంది. చిన్న పిల్లలు ఎక్కువసేపు టీవీ చూడటం వల్ల అసభ్య చిత్రాలు చూసే ప్రమాదం ఎక్కువ అవుతోంది. 'దీన్ని నివారించడానికి తల్లిదండ్రులు చిన్నవాళ్లతో ఎక్కువ సమయం గడపాలి. వారితో పుస్తక పఠనం, నైపుణ్యాభివృద్ధి క్రీడలు ఆడించాలి. పదహారేళ్ల లోపువారు టీవీ చూసే సమయం.. అందులోని కంటెంట్‌పై నియంత్రణ విధించాలి' అని పరిశోధకులు సూచించారు.

## నిద్ర నటిస్తూ విమానంలో ప్రయాణికురాలిపై లైంగిక వేధింపులు

**వాషింగ్టన్ :** విమానంలో తోటి ప్రయాణికురాలిపై ఓ భారతీయుడు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఈ కేసులో ఆ వ్యక్తిని అమెరికా న్యాయస్థానం దోషిగా తేల్చింది. కోర్టు రికార్డుల ప్రకారం.. వరుణ్ అరోరా (38) అమెరికాలో అక్ర మంగా నివాసం ఉంటున్నాడు. 2024 ఆగస్టులో రోడ్ ఐలాండ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రోనాల్డ్ రీగన్ వాషింగ్టన్ విమానాశ్రయానికి వెళ్లాడు. ఆ సమయంలో విమానంలో నిద్రపోతున్నట్టు నటిస్తూ.. తోటి ప్రయాణికురాలితో అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ క్రమంలో బాధితురాలు పలుమార్లు హెచ్చరించినా వేధింపులు కొనసాగించాడు. విమానం గమ్యస్థానానికి చేరుకున్న తర్వాత బాధితురాలు ఆ వ్యక్తి ఫొటో తీసి.. విమానయాన సంస్థకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్‌బీఐ అధికారులు దర్యాప్తు చేపట్టి నిందితుడిని గతేడాది ఆగస్టులో అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి నేరం నిర్ధరణ కావడంతో ఫెడరల్ జిల్లా కోర్టు న్యాయమూర్తి త్వరలోనే శిక్ష ఖరారు చేయనున్నారు. ఈ కేసులో అతడికి రెండేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.





## రికార్డుస్థాయిలో భారత్- చైనా వాణిజ్యం

**న్యూఢిల్లీ :** భారత్– చైనాల మధ్య వాణిజ్యం రికార్డు స్థాయికి చేరుకుంది. గతంతో పోలిస్తే.. 12 శాతం పెరుగుదల కన్పించిందని ఇక్కడి ఆ దేశ దౌత్యవేత్త జు ఫియాంగో పేర్కొన్నారు. ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ సదస్సుకు భారతదేశం అధ్యక్షత వహించనున్న నేపథ్యంలో దానికి మద్దతిచ్చేందుకు చైనా ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. గ్లోబల్ సౌత్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడానికి భారత్‌తో కలిసి పని చేసేందుకు కట్టుబడి ఉందన్నారు. గతేడాది భారత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య జరిగిన ద్వైపాక్షిక భేటీ గురించి ప్రస్తావించారు. ఆ సమావేశం తర్వాత ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత పెరిగాయన్నారు. ఆర్థిక సహకారం కొత్త శిఖరాలకు చేరుకుందన్నారు. 2025లో భారత్–చైనాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 155.6 బిలియన్ డాలర్లకు చేరిందన్నారు. గతంలో కన్నా 12 శాతం వృద్ధి సాధించామన్నారు. చైనాకు భారత ఎగుమతులు 9.7 శాతం పెరిగాయని తెలిపారు. ఈ సందర్భంగా పరస్పర ప్రయోజనాలు, అభివృద్ధి కోసం ఇరుదేశాలు కలిసి ముందుకుసాగాలని పిలుపునిచ్చారు.



## జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

**జమ్మూకశ్మీర్ :** జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వారు జైషే మహ్మద్‌కు చెందినవారుగా గుర్తించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. జైషేకు చెందిన ఇద్దరు ఉగ్రవాదులకు సంబంధించి నిఘా సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు, సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. అనంతరం మిలిటెంట్లు పారిపోయారు. ఉదంపూర్ ప్రాంతంలోని గుహల్లో వారు ఉన్నట్టు సమాచారం అందడంతో మళ్లీ గాలింపు చేపట్టారు. గుహలో ఉన్న వారిపై కాల్పులు జరపడంతో ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారని.. వారిలో ఒకరు పాక్ జాతీయుడు కాగా మరొకరు స్థానిక వ్యక్తి అని పేర్కొన్నారు. వారి నుంచి ఎం4 కార్బైన్ రైఫిల్స్, ఏకే–47 రైఫిల్స్, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

# ఒక్కరోజే రూ.14వేలు పెరిగిన వెండి..

## రూ.1.60లక్షలు దాటిన బంగారం



దేశీయ విపణిలో బంగారం, వెండి ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. అంతర్జాతీయ పరిణామాలు, పెళ్లిళ్ల సీజన్‌కు ముందు గిరాకీ నేపథ్యంలో ఈ లోహాల ధరలు మరోసారి కొండెక్కుతున్నాయి. కిలో వెండి ధర ఒక్కరోజే రూ.14వేలు పెరగ్గా.. బంగారం ధర రూ.1.60లక్షలు దాటి పయనిస్తోంది. హైదరాబాద్ మార్కెట్‌లో ఉదయం 11.30 గంటల సమయంలో 24 క్యారెట్ల మేలిమి 10 గ్రాముల పసిడి ధర రూ.1,64,400 పలికింది. మంగళవారం ఈ ధర రూ.1,58,500గా ఉండగా.. ఒక్కరోజే దాదాపు రూ.6వేలు పెరగడం గమనార్హం. ఇక, క్రితం ముగింపు సమయానికి రూ.2,79,600 వద్ద ఉన్న కిలో వెండి ధర నేడు రూ.2,93,900కు చేరుకుంది. అంతర్జాతీయంగానూ వీటి ధరలు పెరుగుతున్నాయి. స్పాట్ ట్రేడింగ్‌లో ఔన్సు పుత్తడి ధర 5,080 డాలర్లు, ఔన్సు వెండి ధర 87.95 డాలర్లుగా కొనసాగుతోంది. ఇటీవల బంగారం, వెండి ధరల్లో భారీ దిద్దుబాటు నేపథ్యంలో ఈ లోహాలు అందుబాటులోకి వచ్చాయని భావించి కొనుగోళ్లు ఊపందుకున్నాయి. దీనికితోడు అమెరికా-ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన తరుణంలో మళ్లీ వీటిని సురక్షిత పెట్టుబడి సాధనాలుగా మదుపర్లు భావిస్తున్నారని మార్కెట్ అనలిస్టులు పేర్కొంటున్నారు.



## బిజినెస్



## స్వల్పలాభాలతో సూచీలు

దేశీయమార్కెట్ సూచీలు బుధవారం ఫ్లాట్‌గా ముగిశాయి. నేడు సూచీలు తీవ్ర ఊగిసలాటకు గురయ్యాయి. ఐటీ షేర్లు భారీ నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్ 78 పాయింట్ల లాభంతో 83,817 వద్ద ముగియగా.. నిఫ్టీ 48 పాయింట్లు పెరిగి, 25,776 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 83,252 వద్ద (క్రితం ముగింపు 83,739) ప్రారంభమైంది. ఒక దశలో 83,947 వద్ద గరిష్ఠాన్ని తాకింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 9 పైసలు కోల్పోయి.. 90.41వద్ద స్థిరపడింది. నిఫ్టీ సూచీలో ఓఎన్‌జీసీ, ఎటర్నల్, ట్రెంట్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టీపీసీ షేర్లు లాభాల్లో ముగియగా.. ఐటీ రంగ సంస్థలు ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో షేర్లు భారీగా పతనమయ్యాయి. ఏఐ సంస్థ ఆంత్రోపిక్ కొత్తగా ఏఐ టూల్స్‌ను తీసుకు వచ్చింది. అవి డాక్యుమెంట్ రివ్యూస్, డేటా అనాలసిస్ చేయగలవని సంస్థ వెల్లడించింది. సాధారణంగా ఇలాంటి పనులను మల్టీ నేషనల్ కంపెనీలు.. భారత ఐటీ సర్వీస్ ప్రొవైడర్లకు ఔట్‌సోర్సింగ్ కింద అప్పజెప్తుంటాయి. ఆంత్రోపిక్ ప్రకటన మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దాంతో మన ఐటీ షేర్లు ఏడు శాతం వరకు కుంగాయి. నేటి ట్రేడింగ్‌లో సిగాచీ సంస్థ 20 శాతం మేర రాణించింది. ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అమిత్ రాజ్ సిన్హాకు బెయిల్ రావడం ఇందుకు కారణమైంది. గతేడాది సిగాచీ కర్మాగారంలో జరిగిన పేలుడులో 40 మందికిపైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

# కుర్రాళ్లు దంచికొట్టారు

## అండర్-19 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో భారత్

**హరారే:** అండర్-19 ప్రపంచకప్‌లో భారీ అంచనాలతో అడుగు పెట్టి, వరుస విజయాలతో దూసుకెళ్తున్న యువ భారత్.. ఫైనల్లో అడుగు పెట్టింది. బుధవారం సెమీఫైనల్లో ఆయుష్ మాత్రే బృందం 7 వికెట్ల తేడాతో అఫ్గానిస్థాన్‌పై ఘనవిజయం సాధించింది. టోర్నీ చరిత్రలోనే అతి పెద్ద ఛేదనతో భారత్ ముందంజ వేయడం విశేషం. ఆరోన్ జార్జ్ (115; 104 బంతుల్లో 15x4, 2x6) సూపర్ సెంచరీకి.. వైభవ్ సూర్యవంశీ (68; 33 బంతుల్లో 9x4, 4x6), ఆయుష్ మాత్రే (62;





59 బంతుల్లో 5x4, 4x6) మెరుపు అర్ధశతకాలు తోడవడంతో 311 పరుగుల లక్ష్యాన్ని భారత్ 41.1 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. ప్రత్యర్థి బౌలర్లలో నూరిస్తాని 2 వికెట్లు తీశాడు. మొదట అఫ్గాన్ 4 వికెట్లకు 310 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఫైజల్ షినోజాదా (110; 93 బంతుల్లో 15x4), ఉజైరుల్లా (101 నాటౌట్; 86 బంతుల్లో 12x4, 2x6) సెంచరీలతో అదరగొట్టారు. కనిష్క్, దీపేంశ్ తలో 2 వికెట్లు పడగొట్టారు. భారత్ కప్పు కోసం శుక్రవారం ఇంగ్లాండ్‌తో తలపడుతుంది. తొలి సెమీస్‌లో ఇంగ్లాండ్ 27 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాపై విజయం సాధించింది. మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన అఫ్గాన్‌కు ఉస్మాన్ సాదత్ (39), ఖాలిద్ అహ్మద్ జాయ్ (31).. 53 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యంతో శుభారంభం అందించారు. వీళ్లిద్దరూ వెనుదిరిగాక షినోజాదా, ఉజైరుల్లా సూపర్ బ్యాటింగ్‌తో జట్టును తిరుగులేని స్థితికి తీసుకెళ్లారు. ఒక దశలో ఆ జట్టు 265/2తో నిలిచింది. సెంచరీ పూర్తి చేశాక షినోజాదా ఔటవడంతో.. 148 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. చివరి వరకు క్రీజులో నిలిచిన ఉజైరుల్లా స్కోరును 300 దాటించాడు. సెమీఫైనల్లో 311 పరుగుల ఛేదన అంటే కష్టమేమో అనుకుంటే.. భారత టాప్-3 బ్యాటర్లు చెలరేగిపోవడంతో అంత లక్ష్యం చిన్నదైపోయింది. ఆరోన్ జార్జ్ కీలక మ్యాచ్‌లో మేటి ఇన్నింగ్స్ ఆడాడు. మరో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ తనదైన శైలిలో ఫోర్లు, సిక్సర్లతో చెలరేగిపోవడంతో భారత్ 6వ ఓవర్లోనే 50 మార్కును అందుకుంది. 24 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసిన వైభవ్.. పదో ఓవర్లో ఔటయ్యాడు. అప్పటికే స్కోరు 90కి చేరుకుంది. తర్వాత కెప్టెన్ ఆయుష్ మాత్రేతో కలిసి ఆరోన్ శతక భాగస్వామ్యం (114) నమోదు చేశాడు. భారత్ 27వ ఓవర్లోనే 200 దాటేసి లక్ష్యం దిశగా దూసుకెళ్లింది. అర్ధసెంచరీ తర్వాత మాత్రే ఔటైనా.. విహాన్ (38 నాటౌట్)తో కలిసి మూడో వికెట్‌కు 96 పరుగులు జోడించిన ఆరోన్ విజయాన్ని ఖాయం చేశాడు. 95 బంతుల్లో శతకం పూర్తి చేసిన అతను.. విజయానికి 11 పరుగుల దూరంలో ఔటయ్యాడు. వేదాంత్ (5 నాటౌట్)తో కలిసి విహాన్ లాంఛనాన్ని పూర్తి చేశాడు.



## ఐసీసీ ర్యాంకింగ్స్..

### ఏకంగా 32 స్థానాలు ఎగబాకిన ఇషాన్ కిషన్

ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ ఇషాన్ కిషన్ ఏకంగా 32 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం అతను 32వ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన ఐదో టీ20లో ఇషాన్ 43 బంతుల్లోనే 103 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. అభిషేక్ శర్మ అగ్రస్థానంలో, ఫిల్ సాల్ట్ రెండో ర్యాంక్‌లో కొనసాగుతున్నారు. తిలక్ వర్మను వెనక్కినెట్టి జోస్ బట్లర్ నాలుగో స్థానానికి వచ్చాడు. పాథుమ్ నిశాంక, సూర్యకుమార్ యాదవ్ ఒక్కో స్థానం మెరుగై వరుసగా ఐదు, ఆరు ర్యాంకుల్లో ఉన్నారు. బౌలర్ల విభాగంలో వరుణ్ చక్రవర్తి టాప్‌లో కొనసాగుతుండగా.. అర్ష్‌దీప్ సింగ్ రెండు స్థానాలు మెరుగై 14వ ర్యాంకుకు చేరుకున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా రెండు స్థానాలు దిగజారి 15వ ర్యాంకుకు పడిపోయాడు. అక్షర్ పటేల్ మూడు స్థానాలు జంప్ చేసి 17వ ర్యాంకులో నిలిచాడు. ఆల్‌రౌండర్ల విషయానికొస్తే.. పాక్ ప్లేయర్ సైమ్ ఆయూబ్ ఒక స్థానం మెరుగై టాప్‌లోకి రాగా.. హార్దిక్ పాండ్య మూడో ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. శివమ్ దూబె రెండు స్థానాలు ఎగబాకి 9వ ర్యాంకుకు వచ్చాడు.

# ప్రాక్టీస్‌లో గెలిచేశారు

**ముంబయి:** దక్షిణాఫ్రికాతో టీ20 ప్రపంచకప్ ప్రాక్టీస్ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా చితక్కొట్టింది. దాదాపు బ్యాటర్లంతా బ్యాట్లు ఝుళిపించారు. దీంతో బుధవారం భారత్ 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఓపెనర్ ఇషాన్ కిషన్ (53; 20 బంతుల్లో 2x4, 7x6), తిలక్ వర్మ (45; 19 బంతుల్లో 3x4, 3x6) విరుచుకుపడడంతో మొదట భారత్ 5 వికెట్లకు 240 పరుగుల భారీ స్కోరు సాధించింది. నోకియా వేసిన ఓ ఓవర్లో ఇషాన్ వరుసగా 6, 6, 4, 6 బాదేశాడు. అక్షర్ పటేల్ (35 నాటౌట్; 23 బంతుల్లో 2x4, 2x6), సూర్యకుమార్ (30; 16 బంతుల్లో 2x4, 2x6), హార్దిక్ (30; 10 బంతుల్లో 2x4, 3x6), అభిషేక్ (24; 18 బంతుల్లో 3x4, 1x6) కూడా చెలరేగిపోయారు. ఇషాన్ కిషన్ రిటైర్డ్ ఔట్‌గా.. మరో ఓపెనర్ అభిషేక్ రిటైర్డ్‌హర్ట్‌గా వెనుదిరిగారు. ఛేదనలో దక్షిణాఫ్రికా 7 వికెట్లకు 210 పరుగులు చేసింది. స్టబ్స్ (45 నాటౌట్; 21 బంతుల్లో 1x4, 4x6) టాప్ స్కోరర్. రికిల్టన్ (44; 21 బంతుల్లో 4x4, 3x6) రాణించాడు. అభిషేక్ శర్మ రెండు వికెట్లు పడగొట్టాడు.






## హెచ్-1బీ ఫీజులకు చెక్..

### భారత్‌లో గూగుల్ భారీ క్యాంపస్..

హెచ్-1బీ వీసాల జారీకి అమెరికా తీసుకొచ్చిన కొత్త నిబంధనలతో టెక్ కంపెనీలకు విదేశీ ఉద్యోగుల నియామకాలు భారంగా మారాయి. ఈ పరిణామాల నేపథ్యంలో దిగ్గజ సంస్థ గూగుల్ కీలక చర్యలు చేపట్టింది. వీసాలు, ప్రభుత్వ అనుమతుల కోసం ఎదురుచూడకుండా భారత్‌లో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు సిద్ధమైంది. ఇందులోభాగంగానే బెంగళూరులో భారీ క్యాంపస్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు బ్లూమ్‌బర్గ్ కథనం వెల్లడించింది. బెంగళూరులోని టెక్ కారిడార్లలో ఒకటైన వైట్‌ఫీల్డ్ ప్రాంతంలో 20వేల మంది ఉద్యోగుల కోసం గూగుల్ భారీ క్యాంపస్‌ను సిద్ధం చేసుకుంటున్నట్లు ఆ కథనం పేర్కొంది. ఇందుకోసం ఇప్పటికే ఓ ఆఫీసు టవర్‌ను గూగుల్ మాతృక సంస్థ ఆల్ఫాబెట్ లీజుకు తీసుకోగా.. మరో రెండు టవర్ల కోసం చర్చలు సాగిస్తున్నట్లు తెలిపింది. ఈ మూడు టవర్లు 24 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నట్లు తెలుస్తోంది. తొలి టవర్‌లో మరికొన్ని నెలల్లో కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు ఆ కథనం తెలిపింది. మిగతా రెండు టవర్ల నిర్మాణం వచ్చే ఏడాది నాటికి పూర్తికానుందట. మొదటి భవనం లీజును ఆల్ఫాబెట్ అధికారికంగా ధ్రువీకరించింది. ప్రస్తుతం భారత్‌లో గూగుల్‌కు 14వేల మంది ఉద్యోగులున్నారు. వైట్‌ఫీల్డ్ క్యాంపస్ పూర్తిగా మొదలైతే.. అమెరికా వెలుపల గూగుల్ కార్యకలాపాలకు భారత్ కేంద్రంగా మారనుంది.

#### ఏఐ రేసుతో భారత్‌పై దృష్టి..

ఇప్పుడు టెక్ కంపెనీలు ఏఐపై దృష్టిపెట్టాయి. ఇలాంటి తరుణంలో మార్కెట్ సృష్టి, అధునాతన ఇంజినీరింగ్ కార్యకలాపాలకు భారత్ ప్రధాన కేంద్రంగా అవతరిస్తోంది. దీంతో దిగ్గజ కంపెనీలు మన దేశంపై దృష్టి సారిస్తున్నాయి. ఇప్పటికే ఏఐ సంస్థ ఆంత్రోపిక్ భారత్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించింది. గూగుల్ వంటి సంస్థలు కూడా ఆ దిశగా దృష్టిపెట్టాయి. మరోవైపు, హెచ్-1బీ వీసాలపై ట్రంప్ సర్కారు నిబంధనలు కంపెనీల విస్తరణకు కారణమవుతున్నాయి. హెచ్-1బీ వీసా దరఖాస్తులకు లక్ష డాలర్ల ఫీజు చెల్లించాలని ట్రంప్ సర్కారు నూతన నిబంధనలు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీంతో కంపెనీలు తమ దీర్ఘకాల నియామక ప్రణాళికలపై పునరాలోచన చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. అమెరికాకు భారత ఉద్యోగులను తీసుకోవడం కంటే.. భారత్‌లోనే కార్యకలాపాలను సాగించడం ఉత్తమమని పలు కంపెనీలు భావిస్తున్నాయి. దీనివల్ల వీసా ఆలస్యాలు, ఖర్చులను తప్పించుకోవనేది టెక్ సంస్థల ఆలోచనగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో గూగుల్ కొత్త క్యాంపస్ ప్రణాళికలు చేపట్టినట్లు సమాచారం.




## వెనెజువెలా చమురుతో

### భారత్‌కు 3 బిలియన్ డాలర్లు ఆదా

అమెరికాతో ట్రేడ్ డీల్‌పై అంగీకారానికి వచ్చిన భారత్.. వెనెజువెలా నుంచి చమురు కొనుగోళ్లకు సిద్ధమైంది. ఈ నిర్ణయంతో మన దేశానికి ఏటా దాదాపు 3 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.27వేల కోట్లు) ఆదా కానుందట. ఈ మేరకు ఎస్‌బీఐ రీసెర్చ్ రిపోర్ట్ వెల్లడించింది. భారత్ చమురు కొనుగోళ్లను రష్యా నుంచి వెనెజువెలాకు మళ్లిస్తే దిగుమతుల వ్యయం భారీగా తగ్గుతుందని ఈ నివేదిక పేర్కొంది. "వెనెజువెలా చమురు బ్యారెల్‌పై 10-12 డాలర్ల వరకు డిస్కౌంట్ లభిస్తే.. ఆ చమురును ఎంచుకోవడం భారత్‌కు లాభదాయకమే. రవాణా వ్యయం, ఇతర ఖర్చులన్నీ తీసేసినా ఏటా మన దేశానికి చమురు దిగుమతుల బిల్లు 3 బిలియన్ డాలర్ల మేర తగ్గుతుంది. ప్రస్తుతం చమురు ధరల డేటా ప్రకారం.. వెనెజువెలా ముడిచమురు బ్యారెల్ ధర దాదాపు 51 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది" అని ఎస్‌బీఐ రీసెర్చ్ తమ నివేదికలో తెలిపింది. భారత్ తమ ముడి చమురు కొనుగోళ్లను రష్యా నుంచి వెనెజువెలాకు మళ్లిస్తే.. ఖర్చు విషయంలో అనేక అంశాలను పరిగణించాల్సి ఉంటుంది. డిస్కౌంట్ ఎంత వస్తుంది.. రవాణా ఖర్చులు, సమయం, బీమా వంటి వాటిని పరిగణనలోకి తీసుకుని మన వ్యయాలను లెక్కలేసుకోవాలి. భౌగోళికపరంగా వెనెజువెలా మనకు చాలా దూరంలో ఉంటుంది. అక్కడి నుంచి చమురు రవాణాకు పట్టే సమయం.. పశ్చిమాసియా దేశాలతో పోలిస్తే ఐదు రెట్లు ఎక్కువ. ఇక, రష్యా నుంచి వచ్చే సమయం కంటే రెట్టింపు. దీంతో వెనెజువెలా చమురుకు రవాణా వ్యయం అదనపు భారం అవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే, రష్యా నుంచి డిస్కౌంట్ ధరకు చమురు సుదీర్ఘకాలం లభించే అవకాశం లేదనే వాదనలు కూడా ఉన్నాయి. ఉక్రెయిన్‌తో యుద్ధ పరిస్థితులు తగ్గుముఖం పడితే డిస్కౌంట్ ఆగిపోవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామాల వేళ వెనెజువెలా చమురు కొనుగోళ్లకు భారత్ మొగ్గుచూపడం ప్రాధాన్యం సంతరించుకుంది.

రాజముద్ర
www.rajamudranews.com
ప్రతి అక్షరం - ప్రజల కోసం తెలుగు దిన పత్రిక

## చిరుమూవీలో సారా అర్జున్ ?




మన శంకర వరప్రసాద్ సినిమాతో మెగాస్టార్ చిరంజీవి బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం సమ్మర్‌లో అతడి విశ్వంభర చిత్రం కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా తర్వాత బాబీతో మెగా 158 సినిమా చేయబోతున్నాడు చిరు. ఈ ప్రాజెక్ట్ గురించి ఒక ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ వర్గాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో చిరంజీవి కుమార్తెగా ఒక కీలక పాత్ర కోసం 'పొన్నియిన్ సెల్వన్' ఫేమ్, ధురంధర్ సినిమా సారా అర్జున్ పేరును దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. ఈ పాత్ర సినిమాలో అత్యంత కీలకం కానుందని తెలుస్తుంది. అయితే దీనిగురించి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుంది. మ-రోవైపు చిరంజీవి కెరీర్‌లో ఇదొక ప్రత్యేకమైన మూవీగా నిలిచిపోతుందని మెగా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగు తుండగా కన్నడ నిర్మాణ సంస్థ కేవిఎన్ ప్రొడక్షన్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది.

## బోర్డర్-2 నుంచి ఘర్ కబ్ ఆవోగే సాంగ్ విడుదల

బాలీవుడ్ క్లాసిక్ వార్ డ్రామా 'బోర్డర్' చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన 'బోర్డర్ 2' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘనవిజయాన్ని సాధించి సంచలనం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో సినిమాలోని ఎమోషనల్ సాంగ్ 'ఘర్ కబ్ ఆవోగే పూర్తి స్థాయి వీడియోను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. 1997 నాటి ఐకానిక్ పాటను పునర్నిర్మించిన ఈ వెర్షన్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ పాటను ఒరిజినల్ గాయకులు సోనూ నిగమ్, రూప్ కుమార్ రాథోడ్‌లతో కలిసి నేటి తరం గాయకులు అర్జిత్ సింగ్, విశాల్ మిశ్రా, దిల్జీత్ దోసాంజ్ అద్భుతంగా ఆలపించారు. అను మాలిక్ స్వరపరిచిన ఒరిజినల్ ట్యూన్‌కు సంగీత దర్శకుడు మిథూన్ సరికొత్త హంగులు అద్దారు. దాదాపు 10 నిమిషాల నిడివి గల ఈ వీడియో సాంగ్‌లో సన్నీ డియోల్, వరుణ్ ధావన్, దిల్జీత్ దోసాంజ్ మరియు అహన్ శెట్టి సైనికుల భావోద్వేగాలను, వారి త్యాగాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. 1971 భారత్-పాక్ యుద్ధ నేపథ్యంలో అనురాగ్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం జనవరి 23, 2026న విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.



## ఎక్కడా బోర్ కొట్టకుండా 'వారణాసి'ని తీర్చిదిద్దుతున్నాం

- 3.20 గంటల నిడివితో సినిమా విడుదలవుతుంది
- సినిమాలో పురాణాలపై సన్నివేశాలను ఎప్పటికీ మర్చిపోలేరు : రాజమౌళి

**రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న 'వారణాసి' ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. ఎన్నో రోజుల నుంచి అప్‌డేట్స్ కోసం ఎదురుచూసిన అభిమానులకు ఈరోజు చాలా విశేషాలు వచ్చేశాయి. చిత్రబృందం ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'వారణాసి' గురించి పంచుకుంది. దీంతో ఈ చిత్రం ఒక్కసారిగా సోషల్‌మీడియాలో ట్రెండ్ అవుతోంది. రాముడిగా కనిపించనున్నట్లు మహేశ్‌బాబు అధికారికంగా వెల్లడించారు. ఇక రాజమౌళి ఈ సినిమా నిడివితో పాటు 'అవతార్'తో పోల్చడం గురించి మాట్లాడారు.**

"నాకు ఉన్న కొన్ని కమిట్‌మెంట్‌ల కారణంగా మహేశ్‌బాబుతో సినిమా ఆలస్యం అయింది. లేదంటే 15 ఏళ్ల క్రితమే తీసేవాడిని. ఇప్పుడు వారణాసిని భారీ స్థాయిలో విడుదల చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఐమ్యాక్స్‌లలో సందడి చేయనుంది. నేను సినిమాలు ఆలస్యం చేస్తాననే చెడ్డపేరు ఉంది. ప్రొడక్షన్ పనులు లేట్ చేస్తానని వాయిదాలు వేస్తానని అంటారు. ఈ విషయంలో నెటిజన్లు కూడా చాలాసార్లు కామెంట్స్ చేశారు. 'వారణాసి' 3.20 గంటల నిడివితో విడుదలవుతుంది. ఇంత ఎక్కువ నిడివిలో మూడు నిమిషాలు ఆసక్తిగా లేకపోయినా వెంటనే ఆడియన్స్ ఫోన్ తీసుకుంటారు. మేం అందుకే చాలా జాగ్రత్తగా ఎక్కడా బోర్ కొట్టకుండా దీన్ని రూపొందిస్తున్నాం. ప్రేక్షకుడికి ప్రతి క్షణం ఆసక్తి కలిగేలా.. కొత్త అనుభవాన్ని ఇచ్చేలా దీన్ని తీర్చిదిద్దుతున్నాం" అని రాజమౌళి తెలిపారు.

హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్ సృష్టించిన ప్రపంచం 'అవతార్'తో రాజమౌళి 'వారణాసి'ని పోల్చడంపై ఆయన మాట్లాడారు. "అలాంటి వ్యక్తితో పోల్చడాన్ని చాలా గౌరవంగా భావిస్తున్నా. కానీ, ఆయనతో నన్ను పోల్చొద్దు. ఆయన ఒక శిఖరం. ఆయన మాస్టర్. నేను ఇంకా విద్యార్థినే. 'వారణాసి'లో 25 నిమిషాలు పురాణాలపై చిత్రీకరించాం. ప్రేక్షకులు ఎప్పటికీ ఆ సన్నివేశాలను మర్చిపోలేరు. ప్రస్తుతం ఇంతవరకూ మాత్రమే చెప్పగలను" అని దర్శకధీరుడు తెలిపారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## తక్షకుడిగా వస్తున్న ఆనంద్ దేవరకొండ

యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త యాక్షన్ థ్రిల్లర్ 'తక్షకుడు'. గతంలో 'మిడిల్ క్లాస్ మెలోడీస్' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాన్ని అందించిన దర్శకుడు వినోద్ అనంతోజు, ఆనంద్ దేవరకొండ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా టీజర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది. టీజర్ చూస్తుంటే ఇది పక్కా రివెంజ్ డ్రామాగా కనిపిస్తోంది. పెళ్లయిన రోజే తన కుటుంబాన్ని కోల్పోయి, తీవ్ర గాయాలతో అడవిలో పడి ఉన్న యువకుడిని స్థానికులు కాపాడటం, ఆ తర్వాత తన పతనానికి కారణమైన వారిపై అతను తీర్చుకునే ప్రతీకారమే ఈ చిత్ర కథాంశమని అర్థమవుతోంది. ఈ సినిమాలో ఆనంద్ దేవరకొండ మునుపెన్నడూ లేని విధంగా చాలా ఇంటెన్స్ మరియు సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తున్నాయి. ఇక 'లాపతా లేడీస్' ఫేమ్ నితాన్షీ గోయల్ ఈ చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతుండగా, కాలకేయ ప్రభాకర్ కీలకమైన నెగటివ్ రోల్‌లో నటిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం నేరుగా నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగుతో పాటు ప్రధాన భారతీయ భాషల్లో విడుదల కానుంది. ప్రస్తుతం ఈ టీజర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినిమాపై అంచనాలను పెంచుతోంది.




## బైకర్‌లో రాజశేఖర్ పవర్‌ఫుల్ రోల్




ఒకప్పుడు టాలీవుడ్‌లో యాక్షన్ హీరోగా, యాంగ్రీ స్టార్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రాజశేఖర్ కొంతకాలం విరామం తర్వాత మళ్లీ ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. ఈసారి హీరోగా కాకుండా పవర్‌ఫుల్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించడంతో సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. శర్వానంద్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'బైకర్' సినిమాలో రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బైక్ రేసింగ్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం ఏప్రిల్ 3న విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై మంచి అంచనాలు తీసుకురాగా, తాజాగా మేకర్స్ రాజశేఖర్ పాత్రకు సంబంధించిన 'బులెట్ సునీల్' గ్లింప్స్ విడుదల చేశారు. ఈ గ్లింప్స్‌లో రాజశేఖర్‌ను ఓ మాజీ పవర్‌ఫుల్ బైక్ రేసర్‌గా చూపిస్తూ స్టైలిష్ లుక్, గంభీరమైన ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. కొన్నేళ్ల తర్వాత ఆయనను ఇంత ఎనర్జిటిక్‌గా, మాస్ షేడ్ ఉన్న పాత్రలో చూడబోతున్నామనే సంకేతాలు ఈ వీడియో ఇచ్చింది. గ్లింప్స్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. రాజశేఖర్ స్క్రీన్ ప్రెజెన్స్, బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నాయని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. 'ఇది రాజశేఖర్‌కు గ్యారెంటీ కంబ్యాక్ మూవీ అవుతుంది' అంటూ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో ఆయన కనిపించడమే సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. శర్వానంద్‌తో పాటు రాజశేఖర్ లాంటి సీనియర్ నటుడు కీలక పాత్రలో కనిపించడం సినిమాకు అదనపు బలం అవుతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. యూత్‌కు దగ్గరైన బైక్ రేసింగ్ కథతో పాటు అనుభవజ్ఞులైన నటుల ప్రెజెన్స్ ఉండటంతో 'బైకర్' మూవీపై అంచనాలు క్రమంగా పెరుగుతున్నాయి.



## ప్రేమలు సీక్వెల్ ఆగిపోలేదు

మలయాళ సెన్సేషనల్ హిట్ 'ప్రేమలు' చిత్రానికి సీక్వెల్ రాబోతున్న విషయం తెలిసిందే. 'ప్రేమలు 2' అంటూ ఈ సీక్వెల్ రాబోతుండగా.. తాజాగా ఈ ప్రాజెక్ట్ రద్దయిందంటూ వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలపై చిత్రబృందం తాజాగా స్పందిస్తూ.. ఈ ప్రాజెక్ట్ పూర్తిగా నిలిచిపోలేదని కేవలం తాత్కాలికంగా వాయిదా పడిందని స్పష్టం చేసింది. 2024 ఏప్రిల్‌లో ఎంతో గ్రాండ్‌గా ప్రకటించిన ఈ సీక్వెల్‌ను 2025లో ఏడాది విడుదల చేయాలని మేకర్స్ భావించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఇది 2026 సమ్మర్‌కి పోస్ట్‌పోన్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. మరోవైపు చిత్ర దర్శకుడు గిరీష్ ప్రస్తుతం మమితా బైజు, నివిన్ పాలీలతో కలిసి 'బెత్లెహెం కుటుంబ యూనిట్' అనే మరో ప్రాజెక్ట్‌లో బిజీగా ఉండటం కూడా ఒక కారణమని తెలుస్తుంది. తెలుగులో ఎస్.ఎస్. కార్తికేయ ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, చిత్ర నిర్మాణ సంస్థ 'భావన స్టూడియోస్' నుండి ఈ పుకార్లపై ఇంకా ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.

## ఆనంద క్షణాలను అసహ్యంగా మార్చకండి

### లావణ్య త్రిపాఠి స్ట్రాంగ్ కౌంటర్

సోషల్ మీడియాలో వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడటానికి ఆసక్తి చూపని లావణ్య.. ప్రస్తుతం చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. రామ్‌చరణ్- ఉపాసన దంపతులకు ఇటీవల కవలలు జన్మించడంతో మెగా అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా చిరంజీవి కూడా మీడియాతో మాట్లాడుతూ తన ఆనందాన్ని వ్యక్తంచేశారు. అయితే, కొందరు చిరంజీవి ప్రెస్‌మీట్‌ను తప్పుపడుతూ విమర్శలు చేశారు. ఈతరంలో కూడా వారసుడి కోసం కోరుకునేవాళ్లు ఉన్నారా.. అని ఒక వ్యక్తి పెట్టిన పోస్ట్‌కు లావణ్య స్పందించారు. స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తూ పోస్ట్ పెట్టారు. "సాధారణంగా నేను ఇలాంటి పోస్ట్‌లపై స్పందించను. వాటిని అసలు పట్టించుకోను. కానీ, మీలాంటి వారి నుంచి ఇలాంటి వ్యాఖ్యలు ఊహించలేదు. మీ పోస్ట్ చాలా అభ్యంతరకరంగా ఉంది. ఆనంద క్షణాలను మీ కామెంట్స్‌తో అసహ్యంగా మార్చకండి. చిరంజీవి మా అందరితో ఎలా ఉంటారో మీకు తెలుసా.. ఆయన కుటుంబంలోని మహిళలను ముఖ్యంగా మనవరాళ్లను ఎలా చూసుకుంటారో మీకు తెలియదు. ఆయన మహిళలపై చూపే గౌరవంలో ఒక్క శాతం చూపే పురుషులు కూడా బయట తక్కువే. మీకు తెలియని విషయాల గురించి కామెంట్స్ చేయకపోవడం మంచిది" అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. లావణ్య స్పందించిన అనంతరం ఆ వ్యక్తి తన పోస్ట్‌ను తొలగించడం గమనార్హం. ఉపాసన జనవరి 31న కవలలకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ఆరోజు రాత్రే సోషల్ మీడియాలో ఆనందం వ్యక్తంచేసిన చిరంజీవి.. మ-రుసటి రోజు మీడియాతో మాట్లాడారు. చాలా సంతోషంగా ఉందని.. అభిమానులు దీన్ని పండుగలా భావిస్తున్నారని అన్నారు. వారి ఆనందానికి అవధుల్లేవని తెలిపారు.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com